http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 30 మార్చి 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# ఆశావాహుల ఎదురుచూపు!

- మంత్రివర్గ విస్తరణ... పలు శాఖాల్లో మార్పులు
- రోజురోజుకు రసవత్తరంగా రాజకీయాలు
- మంత్రిత్వ శాఖల భర్తీకి ఏఐసీసీ పచ్చజెండా ఊపినట్లు ప్రచారమైతే జరుగుతోంది
- ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో ఆసక్తి
- విస్తరణ ఎప్పుడు జరిగినా తమ శాఖలను మార్చాలని సిట్టింగ్ మంత్రులు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారన్న ప్రచారం
- మరోవైపు పనితీరు ఆధారంగా కొందరు మంత్రుల పోర్టుపోలియోలు మారుస్తారని సమాచారం
- 18 మంది సభ్యులు ఉండాల్సిన తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఆరు బెర్తులు ఖాళీ



హైదరాబాద్

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. అయితే మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ అంతు పట్టడం లేదంటున్నారు. మంత్రిత్వ శాఖల భర్తీకి ఏఐసీసీ పచ్చజెండా ఊపినట్లు ప్రచారమైతే జరుగుతోంది. అయితే విస్తరణ ఎప్పుడు జరిగినా తమ శాఖలను మార్చాలని సిట్టింగ్ మంత్రులు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారన్న ప్రచారం ఆసక్తి కరంగా మారింది. మరోవైపు పనితీరు ఆధారంగా కొందరు మంత్రుల పోర్టుపోలియోలు మారుస్తారంటున్నారు. తెలంగాణ కేబినెట్లో - మిగతా3లో



## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు

- ప్రధానికి రాహుల్ లేఖ
- పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదు
- ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు

# రహదారుల అభివృద్ధికి స్పెషల్ ఫోకస్

- ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు....
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు విస్తరణ, నూతన రోడ్లు నిర్మించాలి..
- హెచ్‌ఆర్‌డీసీఎల్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్‌ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం - మిగతా3లో



## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం

- హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌తో భట్టి విక్రమార్క సమావేశం
- తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోందన్న భట్టివిక్రమార్క
- తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు విద్యుత్ అందించే అవకాశముంటుందని వెల్లడి

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భద్రత పెంపునకు కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సఖుతో సిమ్లాలో సమావేశమైన ఆయన, విద్యుత్ ఒప్పందంపై చర్చించారు. ఈ సందర్భంగా - మిగతా3లో

## పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు ఉగాది శుభాకాంక్షలు



సెలవు

ఉగాది సందర్భంగా కార్యాలయానికి ఆదివారం సెలవు.
కావున సోమవారం పత్రిక వెలువడదు.
పునర్దర్శనం మంగళవారం.

## భారీ ఎన్‌కౌంటర్..

- 20 మంది మావోయిస్టుల మృతి
- గోగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్
- కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం
- ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనం
- కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం



# ఉగాది నుంచి సన్నబియ్యం



- సన్నబియ్యం పంపిణీపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం
- తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని
- రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట

సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేపటి నుంచి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల - మిగతా3లో

# 284 మంది భారతీయుల దగ్గరే రూ. 98 లక్షల కోట్లు

**ముంబై :** దేశంలోనే అత్యంత ధనవంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ బాస్ ముకేశ్ అంబానీ.. ప్రపంచంలోని టాప్-10 కుబేరుల జాబితాలో ఈసారి స్థానం కోల్పోయారు. ఏడాది వ్యవధిలోనే ఆయన సంపద విలువ 13 శాతం తగ్గి రూ. 8.6 లక్షల కోట్లకు పరిమితమైంది. అయినప్పటికీ.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. మరోవైపు అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ.. ప్రపంచంలోనే గతేడాది అత్యధికంగా సంపద పెంచుకున్న వ్యక్తిగా నిలిచారు. ఆయన సంపద రూ. 1 లక్ష కోట్ల మేర పెరిగి రూ. 8.4 లక్షల కోట్లకు చేరుకుంది. హురూన్ విడుదల చేసిన 2025 గ్లోబల్ రిచ్ లిస్ట్ ఈ వివరాలను వెల్లడించింది. కనీసం రూ. 8500 కోట్ల సంపద (1 బిలియన్ డాలర్) ఉన్న వారితో హురూన్ లిస్ట్ విడుదల చేసింది. భారత జీడీపీ రూ. 350 లక్షల కోట్లలో, కుబేరుల సంపద దాదాపు మూడో వంతు ఉన్నట్లు హురూన్ పేర్కొంది. రిలయన్స్ గ్రూప్‌లోని ఇంధనం, రిటైల్ వ్యాపారాలలో వృద్ధి మందగించడం సహా అమ్మకాలు తగ్గడం, రుణ భారం పెరగడం వంటి కారణాలతో.. ముకేశ్ అంబానీ సంపద 13 శాతం తగ్గింది. 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ షేర్లు భారీగా పడిపోయాయి. తర్వాత గత ఏడాది కాలంలో వాటి విలువ తిరిగి పెరగడంతో అదానీ సంపద గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలోనే 13 శాతం పెరిగింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ (రూ. 3.5 లక్షల కోట్లు) దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా నిలిచారు. ఆమెకు తండ్రి శివనాడార్ నుంచి హెచ్‌సీఎల్‌లో 47 శాతం వాటా బదిలీ కావడం ఇందుకు కారణం. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. మహిళా కుబేరుల్లో ఆమె 5వ స్థానంలో నిలిచారు. సగటు సంపదలో భారత్.. చైనాను మించిపోయింది. భారత కుబేరుడి సగటు సంపద రూ. 34,514 కోట్లు కాగా.. చైనాలో ఇది రూ. 29,027 కోట్లుగా ఉంది. ఇది భారత్‌లోని కుబేరుల సంపద పెరుగుతున్నట్టు సూచిస్తోంది. ఇక నగరాల పరంగా చూస్తే.. ముంబైలో కుబేరుల సంఖ్య 90కు చేరింది, గత ఏడాదితో పోల్చితే 11 మంది పెరిగారు. అయితే, ఆసియాలో 'కుబేరుల రాజధాని'



హోదా ముంబై కోల్పోయి, షాంఘై దక్కించుకుంది.
రంగాల పరంగా చూసినట్లయితే.. ఆరోగ్య సంరక్షణ రంగంలో 53 మంది కుబేరులు ఉన్నారు. 35 మంది కన్జూమర్ గూడ్స్, 32 మంది ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన వారు.
భారత కుబేరుల సగటు వయస్సు 68 ఏళ్లుగా ఉంది. అంతర్జాతీయ కుబేరుల సగటు వయసు కంటే ఇది 2 సంవత్సరాలు ఎక్కువ. 34 ఏళ్ల శశాంక్ కుమార్, హర్షిల్ మాథుర్ పిన్న వయస్కులైన కుబేరులుగా నిలిచారు. ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విట్టర్) సంస్థల అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో నిలిచారు. మస్క్ సంపద 82 శాతం (182 బిలియన్ డాలర్లు) పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2025 హురూన్ రిచ్ లిస్టులో తెలుగు వ్యాపారవేత్తలు వారి కుటుంబాల గురించి తెలుసుకుందాం. దివీస్ లేబోరేటరీస్.. దివి మురళి 260వ ర్యాంకులో నిలిచారు. సంపద 10 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎంఈఐఎల్‌కు చెందిన పి. పిచ్చిరెడ్డి సంపద 5.8 బిలియన్ డాలర్లుగా ఉంది. 600 వ ర్యాంకులో నిలిచారు. ఓఇఎఒ కే చెందిన పి.వి. కృష్ణారెడ్డి సంపద 5.6 బిలియన్ డాలర్లుగా ఉంది. అపోలో హాస్పిటల్స్ ప్రతాప్ సి.రెడ్డి సంపద 3.3 బి.డాలర్లు. మరో 14 మంది కూడా ఒక బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగి ఉన్నారు.

## అవినీతి ఆరోపణల కేసు.. 16 ఏళ్ల నిరీక్షణ..

# నిర్దోషిగా హైకోర్టు మాజీ జడ్జి

**చండీగఢ్:** అదొక పదహారేళ్ల క్రితం కేసు.. అందులోనూ హైప్రొఫైల్ కేసు. ఒక జస్టిస్ తనను తాను నిర్దోషిగా నిరూపించుకోవడానికి సుదీర్ఘకాలం వేచి చూసిన కేసు. హర్యానా జడ్జిగా పని చేసిన జస్టిస్ నిర్మలా యాదవ్.. భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే కేసు. అయితే ఆ కేసు సుదీర్ఘంగా విచారణ చేసింది సీబీఐ. చివరకు ఆ కేసులో నిర్మలా యాదవ్ ఎటువంటి తప్పుచేయలేదని తేలడంతో ఆమెకు బిగ్ రిలీఫ్ లభించింది. తాజాగా సీబీఐ కోర్టు.. ఆమెను నిర్దోషిగా తేల్చి తీర్పును వెలువరించింది. 2008 జరిగిన ఈ కేసులో తీర్పు తనకు అనుకూలంగా రావడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. విచారణలో భాగంగా ఈరోజు(శనివారం) సీబీఐ కోర్టుకు హాజరైన ఆమె.. తీర్పు తర్వాత మాట్లాడారు. తనకు న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉందని, అందుకే ఇంతకాలం ఓపిక పట్టిన దానికి ప్రతిఫలం లభించిందన్నారు.

**ఒక జడ్జికి ఇవ్వబోయి.. మరొక జడ్జికి క్యాష్ డెలివరీ**

ఆ ఇదర్దు జడ్జి పేర్లు ఇంచుమించు ఒకే మాదిరి ఉంటాయి. ఒకరు నిర్మలా యాదవ్ అయితే మరొకకే నిర్మలాజిత్ కౌర్.



అయితే హర్యానా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సంజీవ్ బన్సాల్ క్లర్క్.. ఓ రూ. 15 లక్షల నగదును ప్యాక్ చేసుకుని నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు విచారణలో తేలింది. తాను ఇవ్వాల్సింది జస్టిస్ నిర్మలాజిత్ కౌర్ కని కాకపోతే పొరపాటున జస్టిస్ నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు తెలిపాడు ఆ ప్యాక్ తీసుకెళ్లిన అప్పటి క్లర్క్.

**రోజుల వ్యవధిలో ఆమెపై రెండు ఎఫ్ఐఆర్‌లు**

ఈ కేసుకు సంబంధించి 2008, ఆగస్టు 16వ తేదీన ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, ఆ తర్వాత మళ్లీ ఓ కీలక మలుపు తీసుకుంది. అప్పటి యూనియన్ టెర్రిటరీ జనరల్ ఎస్ఎఫ్ రోడ్రిగ్స్ ఆదేశాలతో ఆ కేసును సీబీఐకి బదిలీ చేశారు. దాంతో 12 రోజుల వ్యవధిలో సీబీఐ మరొక ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

**2009 జనవరిలో సీబీఐ విచారణ ప్రారంభం**

జస్టిస్ నిర్మలా యాదవ్ పై వచ్చిన అవినీతి ఆరోపణల్లో దర్యాప్తు చేపట్టేందుకు తమకు అనుమతి కావాలంటూ పంజాబ్, హర్యానా హైకోర్టుకు విజ?ప్తి చేసింది సీబీఐ. దీనికి అనుమతి లభించడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ పై విచారణ చేపట్టింది సీబీఐ. 2011లో ఆమెపై చార్జిషీట్ నమోదు చేసింది సీబీఐ. దీనిలో భాగంగా మొత్తం 84 మంది సాక్షులను పేర్లను నమోదు చేసింది. ఇందులో 69 మందిని విచారించిన సీబీఐ.. ఈ ఏడాది ఫిబ్రవరిలో 10 మంది సాక్షులను తిరిగి విచారించడానికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలోనే 10 మంది కీలక సాక్షులను మళ్లీ విచారించారు. చివరకు ఆ రూ. 15 లక్షల కేసులో జస్టిల్ నిర్మలా యాదవ్ పాత్ర ఏమీ లేదని తేలడంతో ఆమె నిర్దోషిగా నిరూపితమయ్యారు.

# అదృశ్యమవుతున్న బస్టాప్‌లు

సిలికాన్ సిటీ బెంగళూరులో వింత ఘటన జరిగింది. ఎప్పుడూ జనాలతో రద్దీ ఉండే ఓ బస్టాప్ ఉన్నట్టుండి కనిపించకుండా పోయింది. హఠాత్తుగా ఇలాంటి విచిత్రమైన ఘటన జరగడంతో రోజూ అక్కడొచ్చి బస్సెక్కే ప్రయాణీకులు ఆశ్చర్యపోతున్నారు. రోడ్డుపై బస్టాండ్ కనిపించకుండా పోయిందని తెలిసి నోరెళ్లబెడుతున్నారు. ఇందుకు కారణమేంటో తెలియక భయాందోళనలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎందుకంటే కేవలం ఒక్క బస్టాప్ మాత్రమే కాదు. సిటీలో చాలాచోట్ల బస్టాండ్లు ఒకదాని తర్వాత మరొకటి మాయమైపోతున్నాయి మరి.

**బస్టాండ్లనే ఎత్తుకెళ్తున్నారు..**

చాలా ప్రాంతాల్లోలాగే బెంగళూరు కూడా బైక్ దొంగతనాలు, పిక్ పాకెటింగ్, ఇళ్లలో దొంగతనాలు సర్వసాధారణంగా జరుగుతుంటారు. కానీ, ఇప్పుడా జాబితాలోకి బెంగళూరు లోని బస్ స్టాప్ కూడా చేరింది. విచిత్రంగా బస్టాండ్లపై కన్నేసారు బెంగళూరు దొంగలు. కార్పొరేషన్ నిర్మించిన అనేక బస్ షెల్టర్లను ఒకటొకటిగా లేపేస్తున్నారు. నిత్యం జనాలతో నిండి ఉండే ప్రాంతాల్లో ఈ దొంగతనాలు చోటు చేసుకోవడమే అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ వరస బస్టాప్ దొంగతనాలపై కార్పొరేషన్ చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్‌కు, బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ దయానంద్‌కు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన బస్ షెల్టర్ల విషయమై త్వరగా దర్యాప్తు చేయాలని కోరారు.



**తొలి హైటెక్ బస్ స్టాప్ మాయం..**

విజయనగరంలోని గోవిందరాజనగర్ వార్డులో అనేక బస్ స్టాప్‌లు అదృశ్యమయ్యాయి. లేఅవుట్ లోని 14వ కూడలిలో సర్వజ్ఞ స్కూల్ ముందు ఉండే బస్ షెల్టర్ కూడా మాయమైంది. ఈ బస్ షెల్టర్‌ను ఐదు సంవత్సరాల క్రితం రూ.16 లక్షల రూపాయల ఖర్చు చేసి నిర్మించారు. నగరంలో నిర్మించిన మొట్టమొదటి హైటెక్ బస్ షెల్టర్‌గా కూడా ఇది ప్రసిద్ధి పొందింది. ఈ స్టేషన్ గుండా ప్రతిరోజూ దాదాపు 200 బస్సులు తిరుగుతాయి. ఎప్పుడు ప్రయాణీకులతో రద్దీగా ఈ బస్టాప్ దాదాపు నెల రోజుల క్రితం అకస్మాత్తుగా అదృశ్యమైంది. విలువైన కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్, ఇనుప వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అదేవిధంగా, ఆదిచుంచనగిరి ఆట స్థలం సమీపంలోని మరో రెండు బస్ షెల్టర్లు కూడా కనిపించకుండా పోయాయి. బస్టాండ్లు లేకపోవడంతో ప్రయాణీకులు ఎండకు, వానకు నిలబడుతూ తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు..

**న్యూఢిల్లీ:** సముద్ర గర్భం నుంచి ఖనిజాలను వెలికితీసే 'ఆఫ్‌షోర్ మైనింగ్'ను



వ్యతిరేకిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ తీరప్రాంతాల వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించాలన్న కేంద్ర నిర్ణయాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని, ఆఫ్‌షోర్ మైనింగ్ బ్లాక్‌లకు టెంటర్లను తక్షణమే రద్దు చేయాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీరప్రాంత ఎకోసిస్టమ్ దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధికి గండిపడుతుందంటూ కోస్తాతీరంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వివిధ వృత్తుల వారు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రధానికి రాహుల్ గాంధీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రైల్వే టికెట్ కౌంటర్‌లో కొన్నా..
## ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకోవచ్చు

రైల్వే టికెట్లను.. రైల్వే కౌంటర్లలో కొనుగోలు చేస్తే ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా లేదా 139కి కాల్ చేసి రద్దు చేసుకోవచ్చు. అయితే టికెట్స్ క్యాన్సిల్ చేసుకున్న తరువాత




రీఫండ్ కోసం రిజర్వేషన్ కేంద్రానికి వెళ్లాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ కొత్త చొరవ వల్ల ప్రయాణికులు తమ టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి ప్రత్యేకించి స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇది లక్షలాది మంది రైలు ప్రయాణికుల సమయాన్ని ఆదా చేస్తుందని అన్నారు. ఈ-టిక్కెట్లకు బదులుగా కౌంటర్ల నుంచి వెయిటింగ్ టిక్కెట్లు కొనుగోలు చేసిన ప్రయాణీకులు రైలు బయలుదేరే ముందు స్టేషన్‌కు వెళ్లి టిక్కెట్లను రద్దు చేసుకోవాలా?.. అని బీజేపీ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ పై విధంగా సమాధానం ఇచ్చారు. గతంలో ప్రయాణికులు టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి, డబ్బు వాపసు తీసుకోవడానికి రైల్వే కౌంటర్లకు తిరిగి వెళ్లాల్సి వచ్చేది. దీనికోసం ప్రయాణికులు సమయాన్ని వృధా చేయాల్సి వచ్చేది. కొత్త ఆన్‌లైన్ టిక్కెట్ రద్దు వ్యవస్థ భారతీయ రైల్వే వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ ప్రక్రియను చాలా సౌకర్యవంతంగా ఉంటుంది.

## భారీ ఎన్‌కౌంటర్..

**రాయ్‌గఢ్:** మరో భారీ ఎన్‌కౌంటర్‌తో ఛత్తీస్‌గఢ్ ఉలిక్కిపడింది. సుక్మా జిల్లాలో ఈ ఉదయం ఎదురు కాల్పులు చోటు చేసుకోగా.. ఇప్పటిదాకా 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. సుక్మా-దంతేవాడ సరిహద్దులో ఉప్పనల్లి వద్ద



గోగుండ అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం వాటిల్లింది. ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనపర్చుకున్నారు. ఘనటలో ఇద్దరు జవాన్లకు గాయాలైనట్లు అధికారులు ప్రకటించారు. అయితే కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం జరుగుతున్నప్పటికీ.. అధికారికంగా ధృవీకరణ కావాల్సి ఉంది. ప్రస్తుతం అక్కడ ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ పర్యవేక్షణలో డీఆర్జీ, సీఆర్పీఎఫ్ జవాన్లు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే.. గత మూడు నెలల్లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 100 మంది దాకా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టడం గమనార్హం. ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు.
ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.
బీజాపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆంద్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్‌జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా(%ఖుఅనవతీ జుఅఘెశీబత్‌వతీ%) ఛోటెబెథియా కోరోస్కోడో గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.
మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్(%ాజూవతీఫఅశీఅ ఖుస్త్రుతీ%) పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఇప్పటికే జరిగిన అనేక ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో.. ఆపరేషన్ కగార్ చర్యను ఖండిస్తూ మావోయిస్టులు స్పందించారు. మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటి అధికార ప్రతినిధి మోహన్ పేరిట ఓ లేఖ విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ దాడులతో 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు మావోయిస్టులు, ఆదివాసీలను కలిపి మొత్తం 78 మందిని హతమార్చారని అందులో పేర్కొన్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు ఏయే ప్రాంతాల్లో, ఎప్పుడు ఎన్‌కౌంటర్లు జరిగాయి.. ఎంతమంది చనిపోయారు.. వారి వివరాలను తెలుపుతూ మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటి అధికార ప్రతినిధి మోహన్ లేఖను విడుదల చేశారు. పోరాటం విషయంలో రాజీపడబోమని వెల్లడించారు. మావోయిస్టుల ప్రభుత్వ హత్యలను ఖండిస్తూ ఏప్రిల్ 4వ తేదీన బీజాపూర్ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. ఈ లేఖ విడుదలైన మరుసటిరోజే మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం.

# రహదారుల అభివృద్ధికి స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.



**కొత్తగా డబుల్ రోడ్డు**

తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే ఉన్న రహదారులను విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. కొత్తగా రోడ్ల నిర్మాణం కూడా చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలను కలుపుతూ డబులు రోడ్లు నిర్మిస్తామని రేవంత్ సర్కార్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా డబుల్ రోడ్డు నిర్మాణానికి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే రిక్వెస్ట్‌కు స్పందించిన సీఎం రేవంత్ వెంటనే నిధులు కూడా మంజురూ చేశారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన రేవంత్‌రెడ్డి.. అక్కడ వర్సిటీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. స్థల పరిశీలనకు దుబ్బాక వెళ్లాలని సీఎంవో అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా హబ్సీపూర్-లచ్చపేట్ మధ్య ఎప్పట్నుంచో డబుల్ రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. దీనిపై కూడా సీఎంతో చర్చించారు. అక్కడ డబుల్ రోడ్డు నిర్మాణం చేపడితే చాలా పల్లెలలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి సీఎం దృష్టికి తీసుకొచ్చారు.సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి డబుల్ రోడ్డు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు రూ.35 కోట్లు నిధులు మంజూరు చేశారు. హామ్ మోడల్‌లో ఆ రోడ్డును అభివృద్ధి చేస్తామని అధికారులు తెలిపారు. తాము అడిగిన వెంటనే స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కాగా,గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులను హామ్ విధానంలో నిర్మిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. ఆ రహదారులకు ట్యాక్స్ వసూలు చేయబోమని అన్నారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు వేయనున్నట్లు చెప్పారు. రహదారుల ద్వారానే అభివృద్ధి జరుగుతుందని.. రోడ్ల విస్తరణపై తమ ప్రభుత్వ స్పెషల్ ఫోకస్ పెట్టిందని వెల్లడించారు.

**వారిని పట్టించుకోవద్దు.. సీఎం రేవంత్ హాట్ కామెంట్స్**

తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. ఇవాళ(శనివారం) కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆశావాహుల ఎదురుచూపు!

-మొదటిపేజీ తరువాయి

భారీగా ప్రక్షాళనకు అడుగులు పడుతున్నాయంట.. 18 మంది సభ్యులు ఉండాల్సిన తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఆరు పదవుల కోసం చాలా మంది నేతలే రేసులో కనిపిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నాయి.గత కొంత కాలంగా కేబినెట్ విస్తరణ అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం పలు దఫాలుగా చర్చలు జరుపుతూనే ఉంది. కొత్తగా వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ కూడా రాష్ట్రంలోని కీలక నేతలతో వ్యక్తిగతంగా భేటీ అవుతూ.. పరిస్థితులపై ఆరా తీస్తున్నారంట. దీంతో.. మంత్రివర్గ విస్తరణ విషయంలో అధిష్ఠానం ఓ నిర్ణయానికి వచ్చిందని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కేబినెట్ బెర్తులు ఎవరెవరికి కేటాయించాలన్న దానిపై హైకమాండ్ ఓ నిర్ణయానికి వచ్చిందంటున్నారు.ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయడంతో పాటు ఇప్పుడున్న మంత్రుల శాఖలను కూడా మార్చే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు చెప్తున్నారు. పనితీరు ఆధారంగా కాంగ్రెస్ హైకమాండ్ మంత్రుల శాఖల మార్పులు చేర్పులు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తనకు ఇచ్చిన శాఖలపై సీనియర్ నాయకుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం చాలాకాలంగా కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తోంది. ఉత్తమ్ దగ్గరున్న పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖలు వేరొకరికి ఇచ్చి.. వేరే కీలక శాఖలను ఆయనకు ఇచ్చే దిశగా చర్చలు జరుగుతున్నాయంట.అటు మరో సీనియర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తన శాఖ పట్ల అసంతృప్తిగా ఉన్నారంట. కోమటిరెడ్డి తన సీనియార్టీతో పనులు పరుగులు పెట్టించాలని చూస్తున్నా ఆయన నిర్వహిస్తున్న ఆర్ అండ్ బి శాఖలో అధికారులు సహకరించడం లేదన్న అభిప్రాయంలో ఉన్నారంట. అందుకే ఆయన కూడా తన శాఖను మార్చమని కోరుతున్నారన్న టాక్ వినిపిస్తుంది.మరోవైపు తెలంగాణలో ఎక్సైజ్ శాఖ పనితీరుపైనా ప్రభుత్వ, పార్టీ పెద్దలు అసంతృప్తితో ఉన్నారంటున్నారు.. ఆ శాఖను చూస్తున్న జూపల్లి కృష్ణారావు దగ్గరున్న ఎక్సైజ్ శాఖను మరొకరికి ఇచ్చే ఛాన్స్ ఉందంటున్నారు. అలాగే ఇప్పుడు మంత్రుల దగ్గర అదనంగా ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నారంట. ప్రస్తుతానికి కేబినెట్‌లోకి నలుగురినే తీసుకోవచ్చంటున్నాయి ఏఐసీసీ వర్గాలు.ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి దగ్గరున్న హోంమంత్రి పదవి సుదర్శన్‌రెడ్డికి దక్కొచ్చంటూ ఢిల్లీ నుంచి లీక్‌లు వస్తున్నాయి. పార్టీలో సీనియర్ కావడం, వివాదరహితుడిగాఉన్న పేరు, గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండడంతో హైకమాండ్ ఆయన వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మరి మంత్రి వర్గ విస్తరణపై ఎప్పుడు క్లారిటీ వస్తుందో?? శాఖల మార్పులు చేర్పులు ఎలా జరుగుతాయో కాని.. ఈ విస్తరణ తర్వాత కూడా రెండు కేబినెట్ పోస్టులను ఖాళీగా ఉంచే ఛాన్స్ ఉందంటున్నారు.

# భారీగా పెరుగుతున్న ఇళ్ల అద్దెలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది.హైదరాబాద్.. తెలంగాణ రాజధాని. విశ్వనగరంగా గుర్తింపు పొందింది. పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించడంతో ఇక్కడికి కంపెనీలు క్యూ కడుతున్నాయి. దీంతో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉద్యోగులు హైదరాబాద్‌లో స్థిరపడుతున్నారు. కొందరు అద్దెకు ఉంటుండగా, కొందరు ఇళుల కొనుగోలు చేస్తున్నారు.హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లు మరియు ఉన్నత స్థాయి రెసిడెన్షియల్ ప్రాంతాలైన గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా, హైదరాబాద్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి. 2024లో ఒక స్క్వేర్ ఫీట్ ధర సగటున రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఉండగా, 2025 నాటికి ఇది కొన్ని ప్రాంతాల్లో రూ.11 వేల నుంచి రూ.12,500 దాటింది. దీనికి ప్రధాన కారణాలు ఐటీ రంగ విస్తరణ, మెరుగైన మౌలిక సదుపాయాలు, నగరంలోకి వలస వచ్చే జనాభా పెరుగుదల.అద్దెల విషయానికొస్తే, హైదరాబాద్‌లో అద్దె ధరలు కూడా పెరిగినప్పటికీ, ఇళ్ల ధరలతో పోలిస్తే అవి నిష్పత్తిలో తక్కువ వేగంతో పెరుగుతున్నాయి. గచ్చిబౌలిలో 2 ఃఊఐ అపార్ట్‌మెంట్ అద్దె సగటున రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు ఉంటే, అదే ప్రాంతంలో ఇంటి కొనుగోలు ధర రూ.80 లక్షల నుంచి రూ.1.2 కోట్ల వరకు ఉంటోంది. దీని ఫలితంగా, రెంటల్(అద్దె ద్వారా వచ్చే ఆదాయం శాతం) సగటున 4?5% వద్ద ఉంటోంది, ఇది ఇళ్ల ధరల పెరుగుదలతో సమానంగా లేదు.ఈ పరిస్థితి కొనుగోలుదారులకు ఒక సవాలుగా మారుతోంది, ఎందుకంటే అద్దెకు ఇళ్లు తీసుకోవడం కంటే కొనడం ఖరీదైన ఎంపికగా మారింది. అయితే, ఈ ధరల పెరుగుదల నగర ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులకు ఇది ఇప్పటికీ ఆకర్షణీయమైన ప్రాంతంగా ఉందని సూచిస్తోంది.



**అద్దెలు ఇలా..**

హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు నగరంలోని ప్రాంతం, సౌకర్యాలు, రియల్ ఎస్టేట్ డిమాండ్ ఆధారంగా మారుతూ ఉంటాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఇళ్ల ధరల వివరాలు ఇలా ఉన్నాయి.

1. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్ (ఐటీ హబ్ ప్రాంతాలు):
స్క్వేర్ ఫీట్ ధర: రూ.8 వేలు ? రూ. 12,500
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.75 లక్షలు ? రూ. 1.2 కోట్లు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ. 1.2 కోట్లు ? రూ. 2 కోట్లు
విల్లాలు (గేటెడ్ కమ్యూనిటీ): రూ. 2.5 కోట్లు ?రూ. 5 కోట్లు
కారణం: ఐటీ కంపెనీల సామీప్యత, మెరుగైన మౌలిక సదుపాయాలు, మెట్రో కనెక్టివిటీ.

2. కొండాపూర్, కూకట్‌పల్లి (ఉప?ప్రాంతాలు):
స్క్వేర్ ఫీట్ ధర: రూ. 6 వేలు ? రూ. 9 వేలు.
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.60 లక్షలు ? రూ.90 లక్షలు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ. 90 లక్షలు ?రూ. 1.5 కోట్లు
కారణం: ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటం, సాపేక్షంగా సరసమైన ధరలు.

3. బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ (ప్రీమియం ప్రాంతాలు):
స్క్వేర్ ఫీట్ ధర: రూ. 12 వేలు ? రూ. 20 వేలు
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ. 1.5 కోట్లు ? రూ. 2 కోట్లు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.2 కోట్లు ? రూ. 3.5 కోట్లు
విల్లాలు/ఇండిపెండెంట్ హౌస్: రూ.5 కోట్లు ? రూ. 15 కోట్లు
కారణం: లగ్జరీ జీవనశైలి, సెలబ్రిటీలు మరియు వ్యాపారవేత్తల నివాసం.

4. ఉప్పల్, ఔఆ నగర్, దిల్‌సుఖ్‌నగర్ (తూర్పు మరియు దక్షిణ హైదరాబాద్):
స్క్వేర్ ఫీట్ ధర: రూ.4,500 ? రూ.7 వేలు
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.45 లక్షలు ? రూ.70 లక్షలు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.70 లక్షలు ? రూ.1 కోటి
కారణం: సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలం, మెట్రో విస్తరణ.

5. నాంపల్లి, అమీర్‌పేట్ (కేంద్ర హైదరాబాద్):
స్క్వేర్ ఫీట్ ధర: రూ.5 వేలు?రూ.8 వేలు
2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.50 లక్షలు ? రూ.80 లక్షలు
3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.80 లక్షలు ? రూ.1.3 కోట్లు
కారణం: వాణిజ్య కేంద్రాలు, రవాణా సౌలభ్యం.

==================

## ఉగాది నుంచి సన్నబియ్యం

-మొదటిపేజీ తరువాయి

సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

**సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం: ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన సీతారామ ప్రాజెక్ట్ రైతాంగానికి సాగునీరు ఇచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. సాగర్ ఆయకట్టు స్థిరీకరణకు రాజీవ్ కెనాల్‌కు అడగ్గానే నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. భద్రాద్రి రామాలయం విస్తరణ పనులకు రూ.34 కోట్లు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. మైన్స్ ఇంజినీరింగ్ కాలేజ్‌ను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డికు ప్రతిపాదన చేశామని గుర్తుచేశారు. రెండు, మూడు రోజుల్లో యూనివర్సిటీ జీవో వస్తుందని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కేంద్రంతో సంప్రదింపులు జరిపామని అన్నారు. ఉగాది పర్వదినాన వేంసూరు మండలం కల్లూరు గూడెంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోన్న నేపథ్యంలో 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం గొప్ప ముందడుగని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ భాగస్వామ్యంతో ఆర్థికంగా లాభదాయకమైన, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్‌తో పోలిస్తే జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతుండగా, జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం క్రమంగా తగ్గుతోందని ఆయన తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో జీవనదులు అధికంగా ఉండటం వల్ల ఏడాదిలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతరాయంగా జల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు వీలు కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మారనున్న బెల్లంపల్లి

**అదిలాబాద్ :** ఎట్టకేలకు బెల్లంపల్లి కార్మిక క్షేత్రానికి మహర్దశ ఆవరించింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలకు ప్రకటించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల మంజూరులో బెల్లంపల్లికి చోటు కల్పి ంచారు. దీంతో ఈ ప్రాంత వాసుల్లో సంతో షం వెల్లివెరుస్తోంది. పారిశ్రామిక ప్రాంతం గా పేరుగాంచి భూగర్భ గనుల వెనుకడుగుతో బెల్లంపల్లి ఉనికినీ కోల్పోతుంది. ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరుతో బెల్లంపల్లికి పూర్వ వైభవం రానుంది. నూతనంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరులో బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల నియోజక వర్గాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. రూ. 200 కోట్లతో ఒక్కో పాఠశాల 25 ఎకరాల విస్తీర్ణంలో అత్యున్నతమైన ప్రమాణాలతో భవనాలు ఏర్పాటు చేయనున్నారు.నూతనంగా ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల విద్యా బోధన లభిస్తుంది. భవిష్యత్తులో కేజీ నుంచి పీజీ వరకు ఈ ప్రాంతం పిల్లలకు అత్యున్నతమైన విద్య అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరులో ప్రత్యేక చొర వను కనపరిచినట్లు తెలుస్తుంది. సీఎం రేవం త్‌రెడ్డిని ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు విషయంలో తగిన శ్రద్ధ వహించి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. బెల్లంపల్లిలో పాలిటెక్నిక్ కళాశాల మాత్రమే ఉన్నత విద్యా అవ కాశాలకు ఏకైక మార్గంగా ఉంది. ఎంతోకాలంగా ఈ ప్రాంత ప్రజలు తమ పిల్లల ఉన్న త విద్య కోసం సుదూర ప్రాంతాలకు పంపిస్తున్నారు.లక్షల రూపాయలను కార్పొరేటు కళాశాలలకు ఫీజులు రూపంలో చెల్లిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అష్టకష్టాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో ఈ ప్రాంత విద్యార్థులు అందిపుచ్చుకోనున్నారు. ఇప్పటి వర కు బెల్లంపల్లి ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ఏ ఎమ్మెల్యే, ప్రభుత్వాన్ని ఒప్పిం చి ఉన్నత విద్య కళాశాలను సాధించిన ఘనత లేదు.బెల్లంపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను సాధించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రికా ర్డును సొంతం చేసుకున్నారు. ఇదే కాకుండా బెల్లంపల్లిలో ఇంజనీరింగ్ కళాశాల కూడా తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఇంజనీరింగ్ కళాశాల ఒకటి అనే విషయం తెలిసిందే. ఇది ఇలా ఉంటే అత్యున్నతమైన విద్య ప్రమాణాలు గల స్కూల్‌ను సాధించడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనంద డోలికల్లో మునిగిపోతున్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుతో బెల్లంపల్లి జాతీయస్థాయిలో విద్య ప్రమాణాల సరసాన నిలువనుంది. ఏది ఏమైనా ఈ ప్రాంత ప్రజల ఊహకందని అత్యున్నతమైన విద్య ప్రమాణాలు గల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కల నెరవేరినట్టయింది. ఈ మేరకు అధికారగ ణం స్కూల్ నిర్మాణం కోసం 25 ఎకరాల స్థల సేకరణలో ఉన్నారు. స్థలం గుర్తింపు ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారని సమాచారం. ఆమోదయోగ్యమైతే త్వరలోనే ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ స్కూల్ ఏర్పాటులో తొలి ఘట్టం సుఖాంతమైనట్టే.

## ఈ సారైనా... హైదరాబాద్ కు చోటిస్తారా...

## ఆరు పోస్టులకు 12 మంది పోటీ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో క్యాబినేట్ విస్తరణ కాకరేపుతున్నది. మంత్రివర్గ విస్తరణపై కసరత్తు పూర్తిచేసిన పార్టీ అధిష్ఠానం.. ఏ క్షణమైనా కొత్త అమాత్యుల జాబితాను విడుదలచేయబోతున్నట్లు అధి కార కాంగ్రెస్ పార్టీలో జోరుగా చర్చ జరుగుతున్నది. దీంతో ఆశావాహుల్లో ఉత్కంఠ రేపుతున్నది.తమ సామాజికవర్గాలకు మంత్రి పదవి కావాలంటూ పలువురు ఎమ్మెల్యేల డిమాండ్లు తెరపైకి రావడం హస్తం పార్టీలో చర్చనీ యాంశంగా మారింది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి టీమ్‌లో ఆరు బెర్తులే ఖాళీగా ఉన్నాయి.. ఆశావాహులు మాత్రం డజన్ మందికి పైగా ఉన్నా రు. క్యాబినెట్ కూర్పు విషయంలో ఇప్పటికే జిల్లా సమీకరణాలు, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకు ని ఓ అంచనాకు వచ్చినా, పార్టీ అధిష్ఠానానికి ఇప్పుడు పరిస్థితి జఠిలంగా మారిందనే టాక్ వినిపిస్తోంది.తెలంగాణలో 32 లక్షలకు పైగా జనాభా ఉన్న మాదిగ సామాజికవర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఎంపీ, ఎమ్మెల్సీ సీట్లలో అన్యాయం జరిగిందని, మంత్రి వర్గ విస్తరణలోనైనా న్యాయం చేయాలని మాదిగ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే అంశంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలే యాదయ్య, తోట లక్ష్మికాంతరావు లేఖలు రాశారు.ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఎస్సీలోని మాల సామాజికవర్గం నుంచి డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క, స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్‌కు పార్టీ అవకాశం కల్పించిన విషయాన్ని మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలు గుర్తుచేస్తున్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాల సామాజికవర్గానికి కాకుండా మాదిగలకు ఇవ్వాలని కోరుతున్నారు. అందుకు ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలను స్వయంగా కలిసి విన్నవించాలనే ఆలోచనతో ఉన్నారు.బీసీలకు రెండు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. మున్నూరు కాపు, గొల్ల, కుర్మ సామాజికవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు

## సంపాదకీయం

# పంచాంగం ప్రాధాన్యత

“కాల సృజతి భూతాని, కాలస్సంహరతే ప్రజా: కాలము చరాచర సృష్టికి, సృష్టి అంతానికి మూలాధారం. అందుకే కాలాన్ని దైవంగా భావిస్తారు. అలాంటి కాలాన్ని గురించి తెలుసుకు నేందుకు ఉపయోగపడే సాధనమే పంచాంగము. పంచాంగము అనగా పంచంఅంగము. కాలము యొక్క ప్రధాన అంగాలైన, విభాగాలైన తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము అనే అయిదు అంగముల గురించి తెలుపుతుంది, కనుకనే పంచాంగము అని నమాంకితమైంది. మనం ప్రస్తుతం వాడుతున్న క్యాలెండర్ తేదీలు, మాసాలు, సంవత్సరాలను సూచిస్తుంది. ఋగ్వేదంలో నక్షత్ర ప్రస్తావన ఉంది. పంచాంగం గ్రహ గణితానికి మూలమైన, సూర్య సిద్ధాంతం 10వ శతాబ్దంకు ముందు పేర్కొన బడింది. విక్రమ శకాన్ని ఉత్తర, పశ్చిమ భారతావనిలో, నేపాల్ లో అనుసరిస్తారు. అలాగే శాలి వాహన శకమును దక్షిణ భారత దేశంలో, మహారాష్ట్ర, గోవా, ప్రాంతాలలో ఆచరిస్తారు. పూర్ణిమతో మొదలయ్యే నెలను పూర్ణిమాంత మాసమని, అమావాస్యతో పూర్తయ్యే మాసాన్ని అమాంత మాసమని అంటారు. మన దేశంలో అధిక ప్రదేశాలలో పూర్ణిమాంత మాసం వాడుకలో ఉంది మనం అనుసరిస్తున్న కాలం ఆరు భాగాలుగా విభజితమైంది. సంవత్సరం, ఆయనము, ఋతువు, మాసము, పక్షం, దినం. ఇక వివిధ సంవత్సరాలను పరిశీలిస్తే....(1). చంద్రుని గమనం ఆధారంగా చైత్ర శుక్ల పాడ్యమి మొదలుకొని ఫాల్గుణ కృష్ణ అమావాస్య వరకు గల కాలాన్ని చాంద్రమాన సంవత్సరం అంటారు. (2). సూర్యుడు మేష రాశిలో ప్రవేశించి మీన రాశి వరకు సంచరించే కాల ప్రమాణాన్ని సౌరమాన సంవత్సరం అంటారు. (3). 30 రోజులకు ఒక నెల చొప్పున 360 రోజులతో పన్నెండు మాసాలు కలిగి ఉండేది సావన మాస సంవత్సరం. (4). అశ్విని నుండి రేవతి వరకు కలిగిన, నక్షత్రాల మీదుగా చంద్రుడు సంచారం చేసే కాలాన్ని ఒక నెలగా, ఇలా పన్నెండు నెలలు అంటే 324 రోజులు కలిగిన కాలం నాక్షత్ర మాన సంవత్సరం.(5). గురువు ఒక రాశిలో ప్రవేశించి ఆ రాశిలో ఉండే కాలానుగుణ్యాన్ని బార్హస్పత్యమాన సంవత్సరం అంటారు. ఇక ఆయనాల విషయానికి వస్తే, ప్రతి సంవత్సరం ఉత్తర, దక్షిణాయనాలు రెండు ఉంటాయి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన దినం నుండి కర్కాటకం లో ప్రవేశించే వరకు ఉత్తరాయణం, తిరిగి మకరంలో ప్రవేశించే వరకు దక్షిణాయనం. ప్రతి రెండు మాసాలకు కలిపి ఒక ఋతువు. సంవత్సరానికి ఆరు ఋతువులు. చాంద్ర మానం ప్రకారం శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు ఒక మాసం. అవి సంవత్సరానికి పన్నెండు ఉంటాయి. మాసానికి శుక్ల, కృష్ణ రెండుపక్షాలు. దినం అనగా సూర్యోదయం నుండి మొదలై తిరిగి సూర్యోదయంతో ముగిసేది. గ్రహాల పేర్లు ఆధారంగా దినాలకు పేర్ల నిర్ణయాలు జరిగాయి. గణనకు సంబంధించి, అవసరమైన సిద్ధాంత భాగం, ఖగోళ విజ్ఞానం పై ఆధారపడి ఉంటుంది. ఇదే పంచాంగ గణనకు మూలాధారం. గణనకు సంబంధించిన అంశాలను వివరించేవి సిద్ధాంత గ్రంథాలు. సూర్య: పితామహో వ్యాస: వసిష్ఠోత్రి పరాశర: కాశ్యపో నారదో గర్గ: మరీచిర్మనురంగిరా: లోమశ: పౌలిశశ్చైవ చ్యవనో యవనో భృగు: శైనకోష్టాదశ హ్యేతే జ్యోతిష శాస్త్ర ప్రవర్తకా: అని మన ప్రాచీన జ్యోతిష సిద్ధాంత కారుల గురించి శ్లోకాధారం. తర్వాతి కాలంలో, భాస్కరాచార్యుడు, వరాహమిహిరుడు, బ్రహ్మ గుప్తుడు, ఆర్యభట్టు తదితర సిద్ధాంత గ్రంథ కర్తలు ఎందరో ఉన్నారు. వరాహ మిహిరుడు తదితరులు పంచాంగ రూపంలో రాయడానికి అవసరమైన, విధానాలను రూపొందించారు. వాటిని తంత్ర గ్రంథాలు అంటారు. గణేశ దైవజ్ఞాది పండితులు కరణ గ్రంథాలను రచించారు. పంచాంగ గణన సులభం చేశారు. ప్రస్తుత కాలంలో, గ్రహలాఘవం, గణకానందం, నర కంఠీరవం, తిథి రత్నావళి, తిథి చంద్రిక తదితరాలు అందుబాటులో ఉన్నాయి. మానవుడు దైనందిన జీవితంలో ఎన్నో రకాల పనులు చేస్తూ ఉంటాడు. అవి ఎలాంటి ఆటంకాలు లేకుండా, సత్ఫలితాలు పొందడానికి, విజయవంతంగా పూర్తి కావడానికి ఉచిత సమయంలో, ప్రారంభించడం అవసరం. కాల ప్రవాహంలో ఎలాంటి సమయం, సదరు వ్యక్తికి అనుకూల లేదా వ్యతిరేక ఫలితాలను ఇస్తుందో, తెలుసు కోడానికి పంచాంగం ఉప యుక్తమవుతుంది. ప్రధానంగా భారత దేశంలో, ప్రతి శుభ, అశుభ కార్యక్రమానికి పంచాంగం ద్వారా ముహూర్తాన్ని లెక్కించి, దానిని ఆచరించడం అనాదిగా వస్తున్న ఆచరణ. ఒకనాడు యజ్ఞ, యాగాది క్రతువులకు, సాంప్రదాయ సత్కర్మలకు ముహూర్తాలు నిర్ణయిం ప బడగా, నేడు బారసాల, కేశఖండనం, వివాహం, నామకరణం,గృహాది నిర్మాణ ప్రారంభాలు, ప్రవేశాలు, వ్రతాలు, పూజలు, ఒక్కటేమిటి అన్నింటికీ, హైందవ జీవన విధానంలో పంచాంగానికి విడదీయలేని, సంబంధం అనుబంధం ఉంది.

# మావోయిస్టులతో చర్చలే పరిష్కారం!




ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. (ఆ హక్కు ఇప్పటికున్న చట్టాన్నీ, సంప్రదాయాన్నీ దాటిపోయేది కావచ్చు. లేదా ఏ చట్టమూ ఏ సంప్రదాయమూ ఒప్పుకోజాలనిది కావచ్చు.) అంటారు మానవ హక్కుల నేత డాక్టర్ కే. బాలగోపాల్. ఇది మావోయిస్టులు, పాలకులు ఇరువర్గాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశం. పౌర సమాజం సైతం ఆలోచించాల్సిన అంశం. ఇప్పుడు డాక్టర్ కే. బాలగోపాల్ విశ్లేషణ మరింత చర్చ జరుగాల్సిన సందర్భమిది. ఎందుకంటే క్రమంగా మావోయిస్టుల భావజాలానికి బహిరంగంగా ప్రజలు అండగా నిలిచే పరిస్థితి లేదు. మావోయిస్టులు కోరుకునే వ్యవస్థను ప్రజలు తమ హక్కుగా భావించే పరిస్థితి కూడా లేదు. ఇదే పాలకులకు వరంగా మారి చట్టంలోనూ సంప్రదాయంలోనూ లేని కొత్త హక్కు అన్నట్లుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఈ దేశపౌరులపైనే ( మావోయిస్టులు కూడా మనుషులే, ఈదేశ పౌరులే అనే భావంతో చెప్తున్న మాట ఇది ) ఈ దేశ సైన్యంతో యుద్ధం చేయిస్తున్నారు. మరోవైపు తమ భావజాలాన్ని ప్రశ్నించినా లేదా ఏమాత్రం అభ్యుదయంగా ఆలోచించినా వారిని ప్రమాదకరంగా భావించి మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై, ఖూఫ్రూా ఉపా, దేశద్రోహం చట్టం క్రింద అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, మరి కొందరు కోర్టుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది. పాలకులు తమకు వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పక్షాలను గానీ సహించలేకపోతుందనే ఆరోపణల్లో నిజం లేకపోలేదు. ఎందుకంటే ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడుతూనే ఉంది. దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో తెచ్చిన చట్టాలు కూడా ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే. ఇవన్నీ పాలకుల తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

అయితే ముందే చెప్పినట్లుగా... ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. ఈ విషయం సరిగ్గా ఇప్పుడు మావోయిస్టులు, పాలకులు అన్వయించుకున్నప్పుడు ఖచ్చితంగా ఒక ప్రశ్న తలెత్తుతుంది. మావోయిస్టులు చట్టంలోనూ, సంప్రదాయంలోనూ లేని హక్కు కోసం వారి ఆచరణ ఉన్నట్లు పాలకులు భావించినట్లైతే మరి ఏ చట్టంలోను ఏ సంప్రదాయంలో ఉన్న హక్కులాగా ఆపరేషన్ కగార్ పేరుతో పాలకులు మావోయిస్టులపై యుద్దానికి దిగినట్లు..? చట్టంలో ఉన్నహక్కును, ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధంగా, రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛా హక్కును ఉపయోగించుకునే మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామ్యిక వాధులపై అర్బన్ నక్సల్స్ ముద్రవేసి, ఆ పేరుతో చంపడమో, లేక బంధించడమో, లేక కేసులు పెట్టి భయపెట్టడమో చేస్తున్నారంటే ఏ చట్టంలోని, ఏ సంప్రదాయంలోని హక్కుతో పాలకులు చేస్తున్నట్లు..? ఇప్పటివరకు అధికారిక సమాచారం ప్రకారం 20214 %-% 2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 8719 ‘ఉపా‘ కేసులు నమోదయ్యాయంటే అతిశయోక్తి కాదు. అయితే వాటిలో శిక్షలు పడినవి 222 మాత్రమే. ఆ ఎనిమిదేండ్లలో 14,809 మంది ఉపా కింద అరెస్టయితే, 356 మందిపైనే నేరాభి యోగాలు రుజువయ్యాయి. ఉపా కేసుల బనాయింపు పాలకుల కనుసన్నల్లోనే సాగుతోందనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఈ చర్యలను ప్రజాస్వామ్య పాలనకగా చూడగలమా..?

ఇక మావోయిస్టులపై యుద్ధంలో 2000వ సంవత్సరం నుండి 2025 మార్చ్ 21 వరకూ భారత దేశవ్యాప్తంగా 5549 సంఘటనలు నమోదు అయినట్లు ఒక అంచన. ఈ సంఘటనలల్లో పోలిసులు, భద్రత దళాల మరణాల సంఖ్య 2704 కాగా, మావోయిస్టుల మరణాల సంఖ్య 4712 మందిగా ఉన్నది. ఈ ప్రాణ నష్టానికి, ఈ యుద్దానికిఈ పేరుతో సమాజంలో ఉన్న అలజడికి ఇరుపక్షాలు బాధ్యులే అనేది గుర్తించాలి. మావోయిస్టులు చట్టం, సంప్రదాయంలోనూ రెండో హక్కు కోసం ఉద్యమించడం నేరమైనప్పుడు, ఒక భావజాలాన్ని యుద్ధంతో అంతమొందించాలని చూడటం కూడా పాలకులకు తగదు. ఇది మావోయిస్టులు కోరుకునే హక్కులాగే పాలకులు కూడా మరో హక్కు కోసం చేస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది. అది ఈ దేశంలో ఏ భావజాలం లేకుండా పాలకులు చెప్పే భావజాలమే ఫైనల్ గా ఉండాలని అది హక్కుగా భావించి చేస్తున్న యుద్ధం లాగా మిగిలిపోతుంది. అందుకోసమే అటు మావోయిస్టులు, ఇటు పాలకవర్గాలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. యుద్ధం ఫలితాలు చరిత్రలో రక్తపు చరిత్రగా లిఖించబడుతున్నప్పుడు మరో పరిష్కార మార్గాన్ని ఎంచుకోవడానికి సిద్ధపడటంలో వెనుకాడాల్సిన అవసరం లేదు. అందుకే యుద్ధం కంటే శాంతియుత చర్చలతో రాజకీయ పరిష్కారానికి మావోయిస్టులు, పాలకులు సిద్ధపడాలి. అందుకు ఇరువర్గాలు సంసిద్ధంగా ఉండాలి. దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామిక వాదులు, పౌరసమాజం చర్చలకు దారులు వేయాలి. మావోయిస్టులు, పాలకులు అందుకు ద్వారాలు తెరువాల్సిన అవసరం ఉంది. అలాంటప్పుడే ప్రజాస్వామ్యానికి మేలు.

# అసమాన సేవాతత్పరుడు




జనరల్ కోదండర సుబ్బయ్య తిమ్మయ్య భారత సైన్యంలో ఒక విశిష్ట సైనికుడు. అయన 1957 నుండి 1961 వరకు భారత చైనా దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో భారత సైన్యంలో ఛీఫ్ ఇన్ ఆర్మీ స్టాఫ్‌గా కీలకమైన సేవలను అందించారు. రెండవ ప్రపంచ యుద్ధం పదాతి దళానికి నాయకత్వం వహించిన ఏకైక భారతీయుడు. ఆయన భారత సైన్యం అందించిన విశిష్ట అధికారిగా గుర్తింపు పొందారు. కొరియా యుద్ధం తరువాత, యుద్ధ ఖైదీలను వారి వారి దేశాలకు తిరిగి పంపే పనిలో ఐక్యరాజ్య సమితి విభాగానికి నాయకత్వం వహిం చారు. ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత 1964 జూలై నుండి డిసెంబరు 1965 వరకు సైప్రస్ దేశంలో ఐక్యరాజ్య సమితి శాంతి సంరక్షక దళానికి కమాండ ర్‌గా నియమించ బడ్డారు. సైప్రస్ లో 18 డిసెంబరు 1965లో మరణించారు. ఆయన కర్ణాటక రాష్ట్రం కొడగు జిల్లా (పూర్వపు పేరు కూర్గ్) మద్దికెరి గ్రామంలో 1906, మార్చి 30వ తేదీన తిమ్మయ్య సీతమ్మ దంపతులకు జన్మించారు. తల్లి సీతమ్మ విద్యావంతురాలు, సంఘ సేవకురాలు. ఆమెకు బ్రిటిష్ ప్రభు త్వం కైసర్ - ఎ- హింద్ బిరుదును ప్రదానం చేసింది. ఆయ న అన్న పొన్నప్ప, తాను, తమ తమ్ముడు సోమయ్య ముగ్గురూ భారత సైన్యం లో అధికారులుగా పనిచేశారు. మెరుగైన విద్య అభ్యసించాలనే ఉద్దేశంతో తన 8వ యేటనే తమిళ నాడు రాష్ట్రం కూనూరులోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో చేరారు. ఆ తర్వాత బెంగళూరు లోని బిషప్ కాటన్ బాయ్స్ స్కూలులో చదివారు. ప్రాథమిక విద్య ముగిసి న తరువాత డెహ్రాడూన్ లోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాయల్ ఇండియన్ మిలటరీ కాలేజీలో చేరారు. అక్కడి నుండి పట్టా పొందిన తరువాత ఆయన ఇంగ్లాండు లోని రాయల్ మిలటరీ కాలేజీకి తర్వాత శిక్షణ కోసం ఎంపిక చేయ బడ్డారు.

మిలటరీ శిక్షణ తరువాత 1926 ఫిబ్రవరి 4న అయనను బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమించారు. ఆ బ్యాచ్‌లో నియమింప బడిన వారిలో ఆయన తరువాత ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా పనిచేసిన ప్రాణ్ నాథ్ థాపర్ ఉన్నారు. తిమ్మయ్య 19వ హైదరాబాద్ రెజిమెంట్‌కు చెందిన 4వ బెటాలియన్‌లో 1927 మే 28 న నియమించ బడ్డారు. 1928 మే 4 న ఇతడు లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందారు. 1930లో రెజిమెంటల్ సహాయాధికారిగా నియమించిన తరువాత తన నైపుణ్యంతో నార్త్ వెస్ట్ ఫ్రంటియర్ (నేటి పాకిస్తాన్) లోని పఠాన్ ఆదివాసీ తిరుగుబాటు దారులను అణచ గలిగారు. 1935 ఫిబ్రవరి 4న ఇతడు కెప్టెన్‌గా పదోన్నతి పొందారు. 1936 ఏప్రిల్‌లో ఇతడు మద్రాసులోని యూనివర్సిటీ ట్రైనింగ్ కార్ప్స్‌కు సహాయాధికారిగా బదిలీ కాబడ్డారు. తరువాత ఆయనను సింగపూర్ బెటాలియన్‌కు బదిలీ చేశారు. 1941లో ఆయనను ఆగ్రాలోని హైదరాబాద్ రెజిమెంటల్ సెంటర్‌లో సెకండ్ - ఇన్ - కామాం డ్‌గా నియమించారు. తరువాత ఇతనిని క్వెట్టాలోని స్టాఫ్ కాలేజీలో శిక్షణ కోసం పంపారు. అక్కడ అయన, అయన భార్య 1935 క్వెట్టా భూకంప బాధితులకు ఎనలేని సేవలను అందించారు. 1943లో ఆయనను మేజర్ పదవి లభించింది. ఇతడు 25వ పదాతి దళానికి గ్రేడ్2 స్టాఫ్ ఆఫీసర్‌గా నియమితుడైనారు. సైన్యంలో ఆ పదవిని వరించిన తొలి భారతీ యుడు తిమ్మయ్య. పదాతి దళం అడవులలో యుద్ధ శిక్షణను పొంది రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ సేనలను బర్మాలో ఎదుర్కొంది. 1944లో అయన లెఫ్టినెంట్ కల్నల్‌గా పదోన్నతి పొంది బర్మాలో 8వ, 19వ హైదరాబాద్ రెజిమెంట్ లకు కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. 1945లో ఇతడు బ్రిగేడియర్ ర్యాంకుకు ఎదిగారు. యుద్ధంలో అయన సేవలకు గుర్తింపుగా డిస్టింగ్విష్డ్ సర్వీస్ ఆర్డర్‌ను ప్రకటించారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయనను స్వదేశానికి వెనుకకు రప్పించారు. 1947లో భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత పాకిస్తాన్ విభజన సందర్భంగా భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఆయుధాలు, పనిముట్లు, సైన్యం పంపకాల కమిటీలో ఆయనను సభ్యుడిగా నియమించారు. దాని తరువాత సెప్టెంబర్ 1947లో మేజర్ జనరల్‌గా పదోన్నతి కల్పించి 4వ పదాతి దళానికి కమాండ్‌గా నియమించారు. 1948లో కాశ్మీర్‌లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో ఇతడు క్రియాశీలక పాత్రను నిర్వహించారు. 19వ పదాతి దళానికి కమాండర్‌గా వ్యవహరిస్తూ కాశ్మీర్ లోయ నుండి పాకిస్తాన్ సేనను తరిమికొట్టారు. షేక్ అబ్దుల్లా, బక్షి గులాం మొహమ్మద్, జవహర్‌లాల్ నెహ్రూలతో సత్సంబంధాలను ఏర్పరచుకున్నారు. డెహ్రాడూన్‌లోని ప్రతిష్టాత్మక ఇండియన్ మిలటరీ అకాడమీకి కమాండెంట్‌గా వ్యవహరించారు. ఆయనకు గల అపార అనుభవాన్ని పరిగణనలో తీసుకుని ఐకరాజ్య సమితి... తటస్థ దేశాల రిపాట్రియేషన్ కమీషన్‌కు ముఖ్యునిగా నియమించి కొరియాకు పంపింది. ఇది చాలా సున్నితమైన, అసాధారణమైన పని కావడంతో చాకచక్యంతో నెరవేర్చ గలిగారు. ఆయన స్వదేశానికి తిరిగి వచ్చి లెఫ్టినెంట్ జనరల్ హోదాలో జనరల్ ఆఫీసర్ కమాండింగ్, సదరన్ కమాండ్‌గా 1953లో నియమితుడైనారు. 1954లో ఇతనికి భారత ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించింది.ఆయన 1957, మే 7న 6వ ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలను చేపట్టారు. 1959లో అప్పటి కేంద్ర రక్షణ మంత్రి వి. కె. కృష్ణ మేనన్ తో ఏర్పడిన విభేదాల కారణంగా పదవికి రాజీనామా చేశారు. కానీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ అయన రాజీనామాను తిరస్కరించడంతో పదవిలో కొనసాగారు. 35 ఏళ్ల మిలటరీ సర్వీసు పూర్తి చేసుకుని 1961 మే 7న పదవీ విరమణ చేశారు. భారత సైన్యం నుండి పదవీ విరమణ తరువాత ఐక్యరాజ్య సమితి ఆయన సేవలను మరోసారి ఉపయోగించ తలపెట్టి, సైప్రస్‌లో ఐక్యరాజ్య సమితి సేన (ఖచీఖీ×భ్రూ)లకు కమాండర్‌గా జూలై 1964లో నియమించింది. ఆ పదవిలో ఉన్న సమయం లోనే 1965, డిసెంబరు 17న మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని అంత్యక్రియల కోసం బెంగళూరుకు తరలించారు. అయన స్మృత్యర్థం బెంగళూరు, పూనే, సైప్రస్‌లోని లార్నకా నగరాలలో కొన్ని వీధులకు జనరల్ తిమ్మయ్య రోడ్ అని నామకరణం చేశారు. 1966లో రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ ఇతని స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసి గౌరవించింది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రైతుల కళ్ళలో ఆనందం చూడడమే మా ఆశయం..**
**రైతుల పట్ల బీఆర్ఎస్, బిజెపి పార్టీలది మొసలి కన్నీరు**
**రుణమాఫీపై ఎక్కడికైనా చర్చకు సిద్ధం**

**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్అధ్యక్షతన ఏర్పాటు చేసిన 130 వ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావుహాజ రయ్యారు.వఈసందర్భం గాఎమ్మెల్యే మాట్లాడుతూ రుణమాఫీ వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి పారదర్శక పాలన అందించడం జరుగుతుందని చెప్పారు. రుణమాఫీ చేయకుండా బీ.ఆర్.ఎస్, బిజెపి పార్టీలు రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నాయని విమర్శించారు. సుల్తానాబాద్ మండలంలో పెద్ద ఎత్తున రుణమాఫీ జరిగిందన్నారు. ఎన్నికల ముందు తాము రూ.2 లక్షల వరకే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేసినట్టు స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున కటింగ్లు పెట్టి రైతులకు అన్యాయం చేశారని చెప్పారు. ధాన్యం కటింగులు లేకుండా కొనుగోలు జరిపి రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందన్నారు. అలాగే, సన్న వడ్లకు రూ.5 వందల బోనస్ అందించి రైతులను ప్రోత్సహి స్తున్నట్లు చెప్పారు. మళ్లీ ఇదేవిధంగా బోనస్ అంది స్తామని తెలిపారు. సాగునీరు సరఫరాలో ఇబ్బం దులు లేకుండా రైతులకు వెన్నంటి ఉన్నామన్నారు.తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికీ రానున్న ఉగాది నుండి సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. సన్న బియ్యం అందించి కాంగ్రెస్ ప్రభుత్వం మరో చరిత్ర సృష్టించబోతుందని ఎమ్మెల్యేఅన్నారు. రైతులు రోడ్లపైకి కేజీ వీల్స్ తీసుకొస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. సుల్తానాబాద్ సింగిల్ విండో 102 కోట్ల రూపాయల టర్నోవర్ కు చేరుకొని పారదర్శక పాలన అందిస్తోందని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డిసిఓ శ్రీమాల, అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు, కోపరేటివ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కేడీసీసీబీ బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు, అధికారులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** సిపిఎం పార్టీ కల్వకుర్తి ఏరియా కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం కల్వకుర్తిలో ముఖ్య కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్తం పర్వతాలు హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద రైతులకు పంట సాగు కోసం ఇప్పటికీ రెండు సార్లు ఇవ్వాల్సినటువంటి డబ్బులు కనీసం మూడు ఎకరాల లోపు రైతులకు పూర్తిగా ఒకసారి కూడా అందలేదని వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈసారి జిల్లా వ్యాప్తంగా పల్లి పంట దెబ్బతిని అదేవిధంగా మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక ఈరోజు బోర్లు అడుగంటిపోయి రైతులు ఆర్థికంగా అప్పుల పాలు అయ్యారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణం మాఫీ కాలేదని రైతు భరోసా సక్రమంగా అమలు చేయలేదని ప్రైవేటు అప్పులు తెచ్చి ఒక్కొక్కరు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టాల పాలయ్యారని అన్నారు రైతు భరోసా ఇచ్చి, 2 లక్షల వరకు రుణం చెప్పిన ప్రకారం పూర్తిగా మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని పర్వతాలు డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలకు2500 ,విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధాప్య పెన్షన్ 4000 వరకు పెంచుతామని చెప్పిన హామ నిలబెట్టుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇవ్వాలని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించకుంటే జిల్లా మొత్తం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి. ఆంజనేయులు జిల్లా నాయకులు పి. పరశురాములు జిల్లా నాయకులు సి.బాలిరెడ్డి కల్వకుర్తి ఏరియా కమిటీ సభ్యులు కిషోర్, చెన్నయ్య, కృష్ణారెడ్డి, రాజు, శ్రీనివాసులు ,రామకృష్ణ, సురేష్, జగన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో శేఖర్%డాన్స్ మాస్టర్% నేషనల్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ నిధులు నిర్వహిస్తున్న శేఖర్ పుట్టిన రోజు శనివారం కల్వకుర్తి పట్టణంలో తిలక్ నగర్ కాలనీ మరియు దేవరకొండ రోడ్డు వద్ద గల నిరుపేద కుటుంబాలకు అన్నదానకార్యక్రమంనిర్వహించడం జరిగింది.దాదాపు అన్నదాన కార్యక్రమంలో 200 మంది వరకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ మాట్లాడే పెదాల కన్నా సహాయం చేసే మనసు చాలా గొప్పదని ఆ సంకల్పంతో గత కొన్ని సంవత్సరాల నుండి డాన్స్ మాస్టర్ జర్నలిస్టుగా కొనసాగుతూ నేషనల్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ గా నిధులు నిర్వ హిస్తున్నానని. శనివారం తన పుట్టిన రోజు సందర్భంగా శేఖర్ స్వచ్ఛందంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఒక పూట ఒక నిరుపేద కుటుంబానికి ఆకలి తీర్చడానికి తనవంతుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆనంద్ పాస్టర్. బాల్రాజ్. సంతోష్. ఆనంద్ కుమార్. సాయి ప్రసాద్. ప్రకాష్. కిరణ్. డానియల్. శేఖర్ మాస్టర్. జర్నలిస్ట్. కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో సేవకుల మదు సేవకుల మధు అనారోగ్యంతో బాధ పడుతు మరణించడం జరి గింది. మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పం చ్ జిల్లెల్ల రాములు మృతుడి కుటుంబాన్ని పరమార్శించి, మృతుడి తల్లి అలివేల కు 3000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ చైర్మెన్ కొమ్ము గోని రవి గౌడ్ , మాజీ కో ఆప్షన్ మెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమల్ల శ్రీశైలం, డొక్క జంగయ్య, మొక్తాల బాల్, జంగయ్య, చిక్కొండ శ్రీశైలం, ఎముక మహేష్, ఎముక శ్రీహరి, శివ సాయి, గోపాల్, పరమేష్, కట్ట రమేష్, జంగయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం



**మహిళల సాధికారతకు మరో ముందడుగు**
**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఇప్పటికే ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో 167 మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుకి రెడ్డి రాఘవేదర్ రెడ్డి నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలను తీసుకురావడానికి మరో కీలక ముందడుగు వేసింది.ఈ నేపథ్యంలో తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ భేటీ అయ్యారు.ఈ సమావేశంలో మహిళలకు మరింత ఉద్యోగ అవకాశాలు, శిక్షణ వృత్తి పరమైన అభివృద్ధి వంటి అంశాలపై చర్చించడం జరిగింది.ఈ ప్రయత్నం ద్వారా అన్ని సామాజిక వర్గాల మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచి,ఆర్థికంగా స్వయం సమృద్ధం చేయడమే లక్ష్యంగా ఫౌండేషన్ పని చేస్తోందని.మహిళల సాధికారతకు అవకాశం ఉన్న ప్రతి కార్యక్రమానికి చేయూత నందించడానికి ఎప్పుడు ముందుంటామని ఈ సందర్భంగాతెలియజేశారు.ఈ కార్యక్రమంలో,కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నేరస్తుల అరెస్ట్



**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ :** రెండు రోజుల క్రితం జూలపల్లి మండల కేంద్రంలోని ముప్పిరితోట గ్రామంలో తన కూతురును ప్రేమిస్తున్నాడన్న నేపంతో అతి కిరాతకంగా యువకుడ్ని గొడ్డలితో నరికి చంపడంతో పెద్దపల్లి జిల్లాలోనే సృష్టించింది. గత రెండు రోజుల నుండి హత్య చేసిన నిందితుల కోసం పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.నేరస్తులు A1 ముత్యం సదయ్య, A2ముత్యం సమత,A3 సిద్ధ సారయ్యలూ కాట్నపల్లి గ్రామబస్టాండ్ వద్ద హైదరాబాద్ వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తుండగా సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి జూలపల్లి ఎస్సై సనత్ రెడ్డిలు తమ సిబ్బందితో నేరస్తులను పట్టుకొని కోర్టుయందు హాజరు పరిచినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

# శ్రీ తుల్జా భవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** మాడుగుల మండలం కాట్రగాని తండాశ్రీ తుల్జాభవాని మాత ఆలయంలో తాండా వాసులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తుల్జాభవానీ మాత ఆశీస్సు లతో తండా వాసులందరు పాడి పంటల తో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుం టూ.ఆ తదుపరి తండాలో ఏర్పాటుచేసిన శోభాయాత్రలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో,తండా మాజీ సర్పంచ్ హంసిరాంలాల్ నాయక్,తండావాసులునరసింహ,దేవు,రాములు,అమర్సింగ్,రవీంద్ర,యువజన నాయకులు పవన్,హరి,రాజు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నాగిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా




**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల లోని మెదక్ పల్లి కి చెందిన చెన్నయ్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఆకస్మికంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకొని వారి మృత దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం పడకల్ గ్రామంలో మహమ్మద్ సుల్తాన్ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆయన మృతదేహానికి నివాళులర్పించి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

**అభిమాన సంఘం నాయకులు మూడవత్ హరికిషన్ నాయక్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి కి త్వరలో జరిగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పిం చాలని కసిరెడ్డి అభిమాన సంఘం నాయకులు, కాంగ్రెస్ యువ నాయకుడు మూడవత్ హరి కిషన్ నాయక్ రాష్ట్ర ముఖ్య మంత్రి కి జాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి శనివారం ఒక ప్రకట నలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా హరి కిషన్ నాయక్ మాట్లాడారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి 2 సార్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీగా ఎన్నికై జిల్లా అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.జిల్లాపై పూర్తిస్థాయిలో ఎమ్మె ల్యే కసిరెడ్డికి అవగా హన ఉందని,ఉన్నత చదు వులు చదువు కొని రాజకీయాల్లోకి వచ్చి అభి వృద్దే తన ఏజెండాగా కసిరెడ్డి నారాయణ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది కాలంలోనే కోట్ల రూపా యల నిధులతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు.కసి రెడ్డి నారాయణ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే అన్ని వర్గాలకు చేయూ తనిస్తూ ముందుకు సాగు తారని అన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కిమంత్రి వర్గంలో చోటు కల్పించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** వెల్దడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి త్వరలో జరిగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి 2 సార్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీగా ఎన్నికై జిల్లా అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.జిల్లాపై పూర్తిస్థాయిలో ఎమ్మెల్యే కసిరెడ్డికి అవగాహన ఉందని,ఉన్నత చదు వులు చదువు కొని రాజకీయాల్లోకి వచ్చి అభి వృద్దే తన ఏజెండాగా కసిరెడ్డి నారాయణ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది కాలంలోనే కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు.కసి రెడ్డి నారాయణ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే అన్ని వర్గాలకు చేయూ తనిస్తూ ముందుకు సాగు తారని అన్నారు.

# 43వ,తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 29:** మందమర్రి పట్టణంలో 43 వ తెలుగుదేశం పార్టీ ఆ విర్భావం సందర్భంగా.. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు,ఘన నివాళి అర్పించిన తెలుగు యువత రాష్ట్ర నాయకులు సాగర్, వాసాల బైరాజు శ్రీనివాస్.'

# జవాబుదారి తనంతో పని చేయాలి





**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు.**

**- మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థల ఎంపిక.**

**- ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫర.**

**- తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు.**

**అగ్నిధారన్యూస్ మంథని :** చట్టానికిలోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...

ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. కమాన్ పూర్, రామగిరి మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం, మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డిఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పని



చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కుమార్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ కమాన్ పూర్ మండలంలో వేలాది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు. మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, 500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాళ్ళు కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ఉద్యమ సమయంలో కూడా కమాన్ పూర్ మండలానికి జూనియర్ కళాశాల, జే.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ, 130/32 సబ్ స్టేషన్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... కమాన్ పూర్ మండలంతో పాటు రామగిరి, ముత్తారం మండలాల్లో కూడా నూతన తహసిల్దార్ కార్యాల భవనాలను నిర్మిస్తున్నామని , మంథని లో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. అనంతరం రామగిరి మండలంలో 65 లక్షలతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు, 67 లక్షలతో చేపట్టిన కస్తూర్బా గాంధీ విద్యాలయానికి అప్రోచ్ రోడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, 30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, 35 లక్షలతో చేపట్టిన ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు, 80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ లు ఎస్ఈ పి. అర్ కే చక్రవర్తి , ఈ ఈ పి పి ర్.గిరీష్ బాబు, డి ఈ.నవీన్ కుమార్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో.పట్టుబడితే జైలుశిక్ష



**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం మార్చి 29 :** మందమర్రి పట్టణ స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఆధ్వర్యంలో..సర్కిల్లో గల మందమర్రి, కాజిపేట్, దేవాపూర్, రామకృష్ణాపూర్ పరిసర,ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై స్థానిక సీఐ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, మాట్లాడడం జరిగింది.ఆయన మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనం నడపడం చాలా ప్రమాదకరమైన చర్య.మద్యం మనం కళ్లతో చూస్తున్నదానిపై కూడా ప్రభావం చూపుతుంది,మన మస్తిష్కాన్ని,నాడీ వ్యవస్థను క్రమంగా ప్రభావితం చేస్తుంది. ఇది మన అవగాహనను తగ్గించి, మనం తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. అందుకే..మద్యం సేవించి వాహనాన్ని నడపవద్దని పోలీసులు అవగాహన సదస్సు కల్పిస్తున్నారు. అయినప్పటికీ కొందరు పట్టించుకోకుండా.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన. చిన్నచిన్న విషయాలలో గొడవలు పెట్టుకున్న, రౌడీ యాక్టివిటీస్ జరిపిన చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...గత కొన్ని రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినవారికి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్.ఐ రాజశేఖర్,కాసిపేట ఎస్ ఐ ప్రవీణ్ కుమార్, రామకృష్ణాపూర్ ఎస్. ఐ రాజశేఖర్, మందమర్రి సెకండ్ ఎస్.ఐ శ్రీను పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాయిస్ ఉగాది సెలబ్రేషన్స్



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 29 :**మంచిర్యాల పట్టణం హైటెక్ సిటీలో జాయిస్ డే కేర్ % ప్లే గ్రౌండ్ సెంటర్ లో జాయిస్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు ఆసియా ఆధ్వర్యంలో.. ముందస్తు ఉగాది సెలబ్రేషన్స్ నిర్వహించారు. చిన్నారుల కేరింతల మధ్య, ఉత్సాహభరితంగా సాగిన, ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మందమర్రి మండలం తుర్కపల్లి గ్రామంలో పోలీసుల ప్రదర్శన



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 29:** మందమర్రి మండలం తుర్కపల్లి గ్రామంలో పోలీసుల ప్రదర్శనరామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి ఆదేశాల మేరకు, పోలీస్ కళాబృందం, గాన,నృత్య ప్రదర్శనలు ఆత్మహత్యలు, మూఢనమ్మకాలు, అసాంఘిక దురాచారాలు, గంజాయి, సైబర్ నేరాలపై , సిటీ స్టాప్ చైల్డ్ మ్యారేజ్ మరియు డైల్ 100 వీటన్నిటిపై ప్రజా అవగాహన ప్రదర్శనలు..పోలీస్ కళాబృందంచే నిర్వహించిన మందమర్రి పోలీసులు. మందమర్రి మండల్ తుర్కపల్లి గ్రామంలో పోలీసుల ప్రదర్శన ఇందులో భాగంగా, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, అడిషనల్ ఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..



**అన్నం పరబ్రహ్మ స్వరూపం**

**అఖిలభారత యాదవ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బండి సదానందం యాదవ్**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 29 :** మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం భాగంగా..బండి సదానందం యాదవ్, 5,100రూ.తనవంతు భాగంగా,తన నివాసంలో గొట్టే రాజేందర్,వారి భక్త బృందానికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ...అన్నదాన కార్యక్రమము అంటే అన్నం పరబ్రహ్మ స్వరూపం,ఒక్కొక్క మెతుకు బతుకుని కోరుతుంది.ఆ విలువ తెలిసినవారు అన్నార్తుల ఆకలి తీరుస్తుంటారు. అన్నానికి విలువనిచ్చేవారు. పరబ్రహ్మానికీ కూడా విలువని ఇచ్చినట్టే అని ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ అన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం మంత్రికి వినతి



**పాత్రికేయులకు ఇళ్లస్థలాలు ఇప్పించండి.**

**ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బండ సాయి శంకర్.**

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు శనివారం కమాన్ పూర్ మండల పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రావడంతో తమకు గతంలో గుండారం వద్ద ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని దాన్ని మళ్ళీ అక్కడ సబ్ స్టేషన్ నిర్మాణానికి, మాకు ఇచ్చినటువంటి భూమి ప్రభుత్వమే తీసుకోవడం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే పాత్రికేయులకు పట్టాలు ఇచ్చుకుంటూ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని మంత్రిని పాత్రికేయులు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండ సాయి శంకర్, జబ్బార్ ఖాన్, గాదె బాలు, దండే కృష్ణ, ఆరేపల్లి శంకర్ పాల్గొన్నారు. కాగా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వెంటనే మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ కు సూచించారు.

## అభిమాని అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే

**- తుదిశ్వాస వరకు మధన్నపేరే కలవరింపు**

**- కన్నీటి పర్యంతమైన కుటుంబసభ్యులు**

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఓ వృద్ధురాలు తన అభిమానాన్నిచాటుకుంది. తుది శ్వాస విడిచే సమయంలోనూ తన అభిమాన నాయకుని గురించే మాట్లాడుతూ కన్నుమూసిన సంఘటన కమాన్‌పూర్ మండలంలో చోటు చేసుకుంది. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభిమాని పెద్దవ్వ కుంభం లచ్చమ్మ అనే వృద్ధురాలు మృతి చెందగా ఆమె అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. లచ్చమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన పుట్ట మధూకర్ ఆమె అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. అయితే లచ్చమ్మ పుట్ట మధూకర్‌కు పెద్ద అభిమాని...కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటకు ఎప్పుడు వెళ్లినా లచ్చమ్మను కలిసి ఆమె యోగక్షేమాలు తెలుసుకునే వారు. అయితే అనారోగ్యంతోమంచంపట్టిన లచ్చమ్మ తుదిశ్వాస విడిచే సమయంలోనే మధన్నబిడ్డా అంటూ కలవరిస్తూ కన్నుమూసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఇంత పెద్ద అభిమాని మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ భావోద్వానికి గురయ్యారు.....

## తహసీల్దార్ భవన నిర్మాణానికి శంకుస్థాపన..!




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం ? 50 లక్షల డీ. ఎం. ఎఫ్. టీ నిధులతో నిర్మించనున్న నూతన తహసీల్దార్ భవన నిర్మాణానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.

## అడగగానే రైతులకు సబ్ స్టేషన్ మంజూరు చేసిన దుద్దిళ్ల శ్రీను బాబు

**ముత్తారం అగ్నిదారా న్యూస్** .ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి లో సబ్ స్టేషన్ మంజూరు చేయాలని మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు ముత్తారం లో నిర్వహించిన జై బాపు,భిమ్,జై సంవిధన్ కార్యక్రమంలో శ్రీను బాబును కోరగా వెంటనే స్పందించిన శ్రీను బాబు ట్రాన్స్ కో ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి మంజూరు చేయాలని కోరగా అధికారులు సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగింది.ఈ సబ్ స్టేషన్ నిర్మాణంతో మండలంలోని ముత్తారం,ఓడేడు,పారుపల్లి,శాత్రాజ్ పల్లి,వెంకటేశ్వర్ల పల్లి రైతులకు వరం అని జగన్ మోహన్ రావు తెలిపారు.అడగగానే సబ్ స్టేషన్ ఏర్పాటుకు కృషిచేసిన శ్రీను బాబు కు,ట్రాన్స్ కో ఉన్నతాధికారులకు రైతుల పక్షాన నాగినేని జగన్ మోహన్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాలు అమలుపై సర్వే



**అగ్నిధారాన్యూస్ గోదావరిఖని :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖని ఎన్ఎస్ఎస్ యూనిట్స్ -2 ,3లఆధ్వర్యం లో జరుగుతున్న స్పెషల్ క్యాంపు శనివారం 6వరో జుకి చేరుకుంది, ఈ కార్య్ర కమం లో భాగం గా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల మీద ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ లచేతసర్వేనిర్వహింపచేయడం జరిగిందని ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలుపరుస్తున్న పథకాలను వివరించడం, ఉపయోగించు కుంటున్నారో,లేదో తెలుసుకునే ప్రయత్నం చేయడం సంతోషం గా ఉందని ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డా. నరేష్, డా.కిరణ్మయి లు తెలియ జేశారు.ఈ కార్యక్రమం లోడా,సుబ్బారావు,డా. సురేష్,డా.అజయ్,సారయ్య , అరుణ,నాగమణి మరియు అధిక సంఖ్య లో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఒక్కరోజులో 3.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా..

**సింగరేణి చరిత్రలో శుక్రవారం ఆల్ టైం రికార్డ్**

**ఉద్యోగులకు అభినందనలు తెలిపిన సీ.ఎండీ.ఎన్.బలరామ్**



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 29**

సింగరేణి భవన్, మార్చి 29,2025 సింగరేణి చరిత్రలో.. శుక్రవారం బొగ్గు రవాణాలో ఆల్ టైం రికార్డు నమోదయింది. మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేశారు. దీనిలో రైల్వే రేకుల ద్వారా గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయటం కూడా మరో ఆల్ టైం రికార్డే !!ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి శనివారం ఉదయం డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించి తన అభినందనలు తెలియజేశారు. అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందనీ,ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి,రవాణా సాధించాలని తద్వారా, విద్యుత్ డిమాండ్ కు తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు గట్టి పునాది వేయాలని సూచించారు. దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుగా మన రాష్ట్రంతో పాటు,మనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా సరిపడా బొగ్గును సరఫరా చేయ గలిగామన్నారు. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 7.24 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు.రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్ కేంద్రాలకు సమృద్ధిగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు.శుక్రవారం అత్యధికంగా బొగ్గు రవాణా జరగడంలో సంస్థ డైరెక్టర్లు,జనరల్ మేనేజర్లు,అన్ని గనులు,సి.హెచ్.పి.ల అధికారులు, ఉద్యోగులు,కార్మికులు సమష్టిగా కృషి చేసి మంచి ఫలితాలు సాధించారని ఆయన అభినందించారు. కొత్తగూడెం నుంచి ఎక్కువ పరిమాణంలో బొగ్గు సరఫరా చేయడం పై ఆ ఏరియా ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు పర్యావరణ అనుమతులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్తగూడెం వెంకటేశ్ ఖని( వీకే) ఓపెన్ కాస్ట్ కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు.ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు.వీకే ఓపెన్ కాస్ట్ ను అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నామని,అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్ కాస్టు (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో.. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్)ఎస్ డి ఎం.సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులకు సెక్టర్ 2 కమ్యూనిటీ హాల్ అడ్డా..



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** రామగుండం కార్పొరేషన్ లోని 33, 34 డివిజన్లకు సంబంధించిన సెక్టార్ 2 కమిటీ హాల్ గత కొన్నిసంవత్సరాలుగా వినియోగంలో లేకపోవడంతో అక్కడ కొందరు యువత అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకొని నిత్యం ప్రజలకు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిని సింగరేణి ఉన్నతఅధికారులుయాజమాన్యం, పోలీసులు, కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సింగరేణి సెక్టర్ 2 కమిటీ హాల్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని అనేకసార్లు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకురావడం జరిగిందని అయినా యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపడతామని చెప్పి ఇప్పటివరకు ఆచరణలో పెట్టకపోవడం ఇదే అదనుగా పలువురు యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి చీకటి పడితే చాలు మద్యం మత్తు గంజా లాంటి వ్యసనాలకు పాల్పడుతూ ప్రసంగాక కార్యక్రమాలు అడ్డగా మలుచుకుని సమీప ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పోలీసులు పెట్రోలింగ్ చేయాలని, కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పరచాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వెంటనే కమ్యూనిటీ హాల్ నీ వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏప్రిల్ 2వ తేదీన కాలభైరవ ధ్వజస్తంభం ప్రతిష్టపణ మహెూత్సవం




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ధర్మపూర్ లోనిశ్రీలలిత కోటి పార్థివ లింగ దేవస్థానం నందు ఏప్రిల్ 2వ తేదీ బుధవారం నుండి 4వతేది శుక్రవారం వరకు కాలభైరవ ధ్వజస్తంభం ప్రతిష్టపణ మహెూత్సవం,విగ్రహ ప్రతిష్టపణ,బోనాలు, పలు పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ స్థాపకులు ఎస్ కె పాటిల్ తెలిపారు,ఈ ప్రతిష్టపణ సందర్భంగా ఆలయ సన్నిధిలో భజన కీర్తనలు,పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని అలాగే ఈ కార్యక్రమానికి బిచ్కుంద మఠం సోమలింగ శివచార్య స్వామి,వైరాగ్య శిఖమణి అవధూతగిరి మహరాజ్(బర్దిపూర్ ఆశ్రమం), వీరేశ్వర శివచార్య స్వామి (సంస్థాన్ మఠం ధనసిరి), కాశీనాథ్ బాబా(పంచవటి,పంచగామ), బసవలింగ అవధూతగిరి మహరాజ్, దేవగిరి మహరాజ్(ఆదిలక్ష్మి ఆశ్రమం ముంగి),చెన్న మల్లిఖార్జున స్వామి(ఇందూర్ ఆశ్రమం),డా,, రచయ్య స్వామి (రాజయోగా ఆశ్రమం రంజోల్) తదితరులు విచేయనున్నట్లు తెలిపారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు కు అవసరమైన ఏర్పాట్లు : జిల్లా అదనపు కలెక్టర్ మాధురి .



**జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.**

**సహకార శాఖ, ఐకెపి, పోలీసు, రవాణా శాఖ సిబ్బందితో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ సమీక్ష.**

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ మాధురి అధ్యక్షతన సహకార శాఖ ,ఐకెపి, రవాణా, పోలీసు, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ,అధికారులతో రైస్ మిల్లర్లు, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో 24 -25 సంవత్సరానికి జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. 195 కేంద్రాలు దొడ్డ రకం ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేయనున్నట్లు, 21 కొనుగోలు కేంద్రాలు సన్నరకం దాన్యం కోసం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు . 93 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకెపి ఆధ్వర్యంలో 89 కొనుగోలు కేంద్రాలు ,33 కొనుగోలు కేంద్రాలు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ,ఒక కొనుగోలు కేంద్రాన్ని ఎఫ్ఎస్ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనీ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పట్లు చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సంజీవ్ రావు , డిసిఎస్ఓ, శ్రీనివాస్ రెడ్డి డీఎస్ఓ, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ , జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి , ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆర్జీ1 కన్వీనర్ గా ఆరేపల్లి



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్140/2018 ఆర్జీవన్ కన్వీనర్ గా ఆరేపల్లి హరీష్ నియమితులయ్యారు.ఈ మేరకు శనివారం ఏరియా జిఎం తో జరిగిన సమావేశంలో సంఘం జనరల్ సెక్రెటరీ ఆంథోటి నాగేశ్వర్ రావు కమిటీని పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల హక్కుల రక్షణకు ఎల్లప్పుడూ సభ్యులు కట్టుబడి పని చేయాలని సూచించారు.హక్కుల సాధనలో సంఘం సమస్యలు పరిష్కారంలో జిఎం సహకరించాలని కోరారు.అనంతరం హరీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు ఎల్కతుర్తి రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు సెంట్రల్ కమిటీ సభ్యులు ఇరువురాల శ్రీనివాస్ ఏరియా లైసెన్స్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు నాయకులు ఈర్ల రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శంకర్,రాకేష్,రాజేష్,సంతోష్,శివ,బాలకిషన్,శరత్,సుభాష్,కుమార్ రాజా పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీని వినియోగించుకోవాలి

**- మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్**



**అగ్నిధార న్యూస్ మంథని :** ఎల్ఆర్ఎస్ 25% రాయితీని మంథని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము ప్రకటించిన ఎల్ఆర్ఎస్ రుసుము 25 శాతం తగ్గింపు రాయితీ, ఆస్తి పన్ను (ఇంటి పన్ను) బకాయిలు గల యజమానులకు వన్ టైం స్కీం 2024-25 సంవత్సరం వరకు బకాయి ఉన్న ఆస్తి పన్ను ఒకేసారి చెల్లించిన వారికి ఆస్తిపన్ను పై గల వడ్డీలో 90 శాతం రాయితీని కల్పించడం జరిగినదని అన్నారు.ఈ అవకాశం మార్చి 31, 2025 వరకు మాత్రమేనని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 8వ కాలనీ టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అగ్నిధార న్యూస్ 8 ఇంక్లైన్ కాలనీ:** 8వ కాలనీలోని పార్టీ ఆఫీస్ దగ్గర టిడిపి. టిఎన్ఎస్ఎఫ్ నాయ కులు 43వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో బిసి సెల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొండి శ్రీనివాస్ కేక్ ని కట్ చేయడం జరిగినది.. టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు ఎండీ వాజీద్ మాట్లా డుతూ. నందమూరి తారక రామా రావు తెలంగాణ గడ్డపై స్థాపించిన తెలుగుదేశం పార్టీ నీ 9 నెలలనే అధికారం తీసుకోవడం జరిగిందని బడుగు బలహీన వర్గాలు బీసీ లను ఎందర్నో తయారుచేసిన ఒక యూనివర్సిటీగా రూపొందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని. రాబోయే కాలంలో తెలుగుదేశం పూర్వ వైభోగం తెలంగాణలో వస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి ఆర్జి 2 అధ్యక్షులు. చెవ్వ మల్లయ్య. సత్యనారాయణ నారి. మహేంద్ర చారి. శ్రీనివాస్. అజయ్. పాల్గొన్నారు.

# న్యాయవాదుల దీక్షలకు ఐఎఫ్టియు సంఘీభావం



**అగ్నిధార న్యూస్,( రామగుండం) :** హైదరాబాద్ లో అడ్వకేట్ ఇజ్రాయిల్ హత్యను ఖండిస్తూ గోదావరిఖనిలో బార్ అసోసియేషన్ దీక్షలకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మద్దతు శనివారం ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాదులో అడ్వకేట్ ఇజ్రాయిల్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హత్యకు కారకులను కఠిన చర్యలు తీసుకోవాలని,న్యాయవాదులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.శిబిరాన్ని సందర్శించిన వారిలో ఐఎఫ్టీయు,సీపీఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు డి.రాజేశం,జి.మల్లేశం,పెరుక మొండయ్య,ఎస్.ప్రసాద్,ఎం.సి.బాబు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చిత్ర పటానికి పాలాభిషేకం

**- స్వగృహంలో సన్మానం చేసిన రచ్చపల్లి గ్రామస్తులు**

**అగ్నిధార న్యూస్ మంథని :** చాలా రోజుల నుంచి ఎదురు చూస్తున్న గ్రామ పంచాయతీ గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా జి పి గెజిట్ నోటిఫికేషన్ కోసం సహకరించిన మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్, మాజీ మంత్రి కేటీఆర్, పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కు రచ్చపల్లి గ్రామ పంచాయతీ వద్ద రచ్చపల్లి గ్రామస్తులు చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ స్వగృహానికి వెళ్లి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్. మాజీ ఎంపీటీసీ మిరియాల ప్రసాద్ రావు , మాజీ ఉప సర్పంచ్ గుర్రం సదానందం , బి అర్ ఎస్ నాయకులు నల్లగొండ లింగయ్య , సింగనవేన కుమార్ , నాగరాజు.లింగయ్య , మల్లేష్ , సతీష్ ,వడ్లకొండ శ్రీనివాస్ ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఉగాది పండుగ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి ప్రజా ప్రతినిధులకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ శ్రేణులు తమ స్నేహితులు,బంధు మిత్రులతో సంతోషంగా ఉగాది పండగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# తెలుగు రాష్ట్రాలకు తెగులు వచ్చిందా?





## తెలుగు రాష్ట్రాల సొమ్ము త్వరలోనే పక్క రాష్ట్రాలకు పంపేమా?

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ఆంధ్ర,తెలంగాణ రెండు రాష్ట్రాల్లో మందు మద్యం మటన్ ఏరులై పారుతుంది ప్రతి రంగంలోనూ పక్క రాష్ట్రాల వాళ్ళు పాగా వేశారు కూలీలుగా మన దగ్గరికి వలసలు వచ్చి బాగా సంపాదించి మనరాష్ట్ర సంపదను,సంపాదనను వారి స్థానిక రాష్ట్రాలకు బదిలీ చేసే ప్రయత్నంలో ఉన్నారు.ఇది ఇలాగే కొనసాగితే రెండు తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా దివాలా తీసే అవకాశాలు ఉన్నాయి. భవన నిర్మాణ రంగంలోనూ, మినీ పరిశ్రమలైన, రైస్ మిల్లులు, పెళ్ళ బట్టీలు,బట్టలవ్యాపారాలు, గోల్డ్ వ్యాపారాలు, ఒకటి కాదు అన్ని రంగాలలో యజమానులు గాను, కూలీలుగాను రాజస్థాన్,బీహార్ ఒరిస్సా, ఛత్తీస్గఢ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలు తమకు నైపుణ్యం ఉన్న అన్ని రంగాలలో ప్రస్తుతానికి ముందంజలో కొనసాగుతున్నారు.వారు మార్వాడిలా రూపాంతరం చెందుతుంటే మన తెలుగు రాష్ట్రాల యువత ముందుకు బానిసై సమయాన్ని వృధా చేస్తూ సంపదను కోల్పోతూ సుఖమైన జీవితానికి అలవాటు పడి తమకు నచ్చిన పార్టీల జెండాను మోస్తూ జీవితాలను నాశనం చేసుకోవడం కాకుండా రాష్ట్రలు దివాలా తీయడానికి కారణం అవుతున్నారు. ప్రభుత్వాలు మేధావులు యువత ఇప్పటికైనా స్పందించి తెలంగాణ ఆంధ్రాలో ఉన్న వ్యవసాయ రంగంలో గానీ పారిశ్రామిక రంగంలోని విద్యా రంగంలో గానీ స్థానికులకు అవకాశాలను కల్పించి, యువతుకు సరైన శిక్షణ ఇచ్చి స్థానికేతర్ల పై ఆధారపడకుండా మన రాష్ట్రాల సంపదను కాపాడుకోవాలని మన యువత నైపుణ్య రంగంలో ముందంజలో ఉండాలని ప్రయత్నం చేద్దాం.

# ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికీ దక్కదు.

**అలాంటి అవకాశాన్ని పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలి.**

**నాయబ్ తాహసిల్దార్ శ్రీకాంత్ రావు పదవి విరమణ సభలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికీ దక్కదని, అలాంటి అవకాశాన్ని పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా రెవెన్యూ విభాగంలో ప్రస్తుతం ఐ సెక్షన్ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న నాయబ్ తహసిల్దార్ బక్షి శ్రీకాంత రావు ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులకి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సహా శ్రీకాంతరావు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సహొద్యోగులు హాజరయ్యారు. ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీకాంత్ రావుని కలెక్టర్, అదనపు కలెక్టర్ల తోపాటు, సన్నిహితులు, సహొద్యోగులు శాలువాలతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, ఆ అవకాశం దక్కిన వారు దాన్ని సద్వినియోగం చేసుకొని సేవ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీకాంత రావు తన ఉద్యోగాన్ని క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించారన్నారు. శ్రీకాంత రావు నుండి వచ్చే ఫైల్ ఏదైనా తెలుగు భాషలో చాలా స్పష్టంగా ఉంటుందని, చాలా మంచి నైపుణ్యత, అనుభవం కలిగిన ఉద్యోగి అని కొనియాడారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇవ్వడానికి వచ్చే బాధితులతోనూ ఆయన ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. పెండింగ్ ఫిర్యాదుల స్టేటస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉంటారని చెప్పారు. ఇప్పుడు ఆయన ఉద్యోగ విరమణ పొందుతున్నారని చెప్పడం బాధగానే ఉందని అన్నారు. శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ తర్వాత తన తదుపరి జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ శ్రీకాంత రావు చాలా మృదుస్వభావి అని, పనిని ఎంతో పద్ధతిగా చేస్తారని చెప్పారు. ఆయనకు అన్ని విషయాల పైన అవగాహన ఉందని అన్నారు. ప్రజావాణి అర్జీలను పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య మాట్లాడుతూ శ్రీకాంత రావు సమయపాలన కలిగిన వ్యక్తి అని, ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. వీరితోపాటు కార్యక్రమానికి విచ్చేసిన వారంతా శ్రీకాంత్ రావు విధుల్లో భాగంగా చేసిన ప్రజాసేవ గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రావు సన్నిహితులు, పాత్రికేయులు, సహొద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## కీలక రంగాల మందగమనం




దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం స్పష్టమవుతోంది. అత్యంత కీలకమైన ఎనిమిది మౌలిక వసతుల రంగాల ఉత్పత్తి పడకేసింది. 2025 ఫిబ్రవరిలో మౌలిక వసతుల రంగాలు ఉత్పత్తి పెరుగుదల ఏకంగా 2.9 శాతానికి పరిమితమయ్యిం ది. ఇది ఐదు నెలల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. గతేడాది సెప్టెంబర్‌లో అత్యల్పంగా 2.4 శాతం వృద్ధి చోటు చేసుకుంది. 2024 ఇదే ఫిబ్రవరిలో 7.1 శాతం వృద్ధి నమోదయ్యింది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన ఫిబ్రవరి మాసంలో బొగ్గు (1.7 శాతం), రిఫైనరీ ఉత్పత్తులు (0.8 శాతం), ఉక్కు (5.6 శాతం), విద్యుత్ (2.8 శాతం) వంటి రంగాల్లో ఉత్పత్తి క్షీణించింది. మరోవైపు ఎరువులు, సిమెంట్ రంగాలు వరుసగా 10.2 శాతం, 10.5 శాతం చొప్పున వృద్ధితో మెరుగైన పనితీరును కనరబ్చాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో కీలక రంగాల ఉత్పత్తి 4.4 శాతానికి పరిమితమయ్యింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 7.8 శాతం రికార్డ్ వృద్ధి చోటు చేసుకుంది. ఈ ఎనిమిది రంగాలు మొత్తం దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో 40.27 శాతం వాటాను కలిగి ఉన్నాయి. అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజల ఆదాయాలు తగ్గడం తదితర పరిణామాలు వస్తు డిమాండ్‌ను దెబ్బతీస్తున్నాయి. దీంతో కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ఈ ప్రభావం కీలక మౌలిక వసతుల రంగాల ఉత్పత్తిపై ప్రభావం చూపుతుతున్నాయని తెలుస్తోంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పరిశ్రమలు, ఉపాధి మరింత దెబ్బతినె అవకాశాలున్నాయి.

## ఏటీఎం వైపు వెళ్లారో.. బాదుడే



బ్యాకింగ్ వినియోగదారులపై మరో భారం పడనుంది. నగదు ఉపసంహరణ లేదా ఇతర సేవల కోసం ఇక నుంచి పరిమితి మించి ఏటీఎం వినియోగిస్తే ఒకొక్క లావాదేవీపై రూ.23 చొప్పున భారం పడనుంది. ఈ మేరకు వినియోగదారులపై ఛార్జీల బాదుడుకు బ్యాంకులు ప్రతిపాదించగా అందుకు భారత రిజర్వుబ్యాంకు అనుమతులిచ్చింది. వచ్చే మే నెల 1వ తేదీ నుంచి పెరిగిన ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. సాధారణంగా కస్టమర్లకు ఒక నెలలో సొంత బ్యాంకు ఏటీఎం నుంచి ఐదు లావాదేవీలు (నగదు, బ్యాలెన్స్ ఎంక్వైరీ, మినీ స్టేట్‌మెంట్) ఉచితంగా పొందొచ్చు. అదే వేరే బ్యాంకు ఏటీఎం నుంచి అయితే మెట్రో ప్రాంతాల్లో 5 లావాదేవీలు, ఇతర ప్రాంతాల్లో 3 లావాదేవీలకు అనుమతిస్తారు. ఈ పరిమితి దాటితే లావాదేవీ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఒక్కో లావాదేవీకి రూ.21 చొప్పున ఖాతాదారుల నుంచి రుసుము వసూలు చేస్తున్నారు. ఆర్‌బిఐ తాజాగా అనుమతించిన నేపథ్యంలో ఆ మొత్తం రూ.23కి పెరగనుంది. బ్యాంకింగ్ సేవల్లో ఒకప్పుడు విప్లవాత్మకంగా భావించిన ఏటీఎంల్ను.. డిజిటల్ చెల్లింపుల పెరుగుదలతో సవాళ్లను ఎదుర్కొంటున్నా యి. అయితే గ్రామీణ ప్రాంతాల్లోనూ, ఇంటర్నెట్ సేవలందని ప్రాంతాల్లోనూ నేటికీ ఎటిఎంలే కీలకం. తాజా ఫీజు పెంపు నేపథ్యంలో గ్రామీణ ప్రజలపై అధిక భారం పడనుంది.

# గోల్డ్ మరో ఆల్‌టైం రికార్డు



పసిడి ధరలు సరికొత్త జీవితకాల రికార్డు గరిష్ఠానికి ఎగబాకాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం 10 గ్రాముల ధర శుక్రవారం రూ.1,100 పెరిగి రూ.92,150కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛత లోహం కూడా అదే స్థాయిలో పెరిగి రూ.91,700కి చేరుకుంది. గోల్డ్ రేట్లు పెరగడం వరుసగా ఇది మూడో రోజు. కిలో వెండి సైతం రూ.1,300 పెరుగుదలతో రూ.1,03,000 ధర పలికింది. అంతర్జాతీయంగా వీటి ధరలు పెరగడం ఇందుకు ప్రధాన కారణం. ఇంటర్నేషనల్ స్పాట్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ 3,086.08 డాలర్లకు చేరగా.. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్టు రేటు సరికొత్త రికార్డు గరిష్ఠం 3,124.40 డాలర్లకు ఎగబాకింది. స్పాట్ సిల్వర్ 34.42 డాలర్లకు పెరగగా.. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్ కాంట్రాక్టు రేటు 35.33 డాలర్లకు చేరింది. 2024-25లో గోల్డ్ 35 శాతం అప్: ఈ ఆర్థిక సంవత్సరం తొలి రోజున (2024 ఏప్రిల్ 1) రూ.68,420 పలికిన 10 గ్రాముల బంగారం.. గడిచిన ఏడాది కాలం లో రూ.23,730 (35 శాతం) పెరిగింది. ఫెడ్ రేట్ల తగ్గింపు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతోపాటు తాజాగా ట్రంప్ సుంకాలు గోల్డ్ ర్యాలీకి కారణమయ్యాయి. ట్రంప్ సుంకాలతో ముమ్ముందు ఆర్థిక అనిశ్చితులు మరింత తీవ్రతరమయ్యే అవకాశాలున్నాయి. ఇందుకుతోడు, అమెరికా మళ్లీ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవచ్చున్న అంచనాలూ ఉన్నాయి. ఇదే గనక జరిగితే, బంగారం, వెండి ధరలు మరింత ఎగబాకడం ఖాయమని బులియన్ విశ్లేషకులు అంటున్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఔన్స్ గోల్డ్ 3,300 డాలర్లకు చేరుకోవచ్చున్న అంచనాలున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 3,300 డాలర్లకు చేరితే, దేశీయంగా తులం మేలిమి బంగారం రూ.లక్ష దాటే అవకాశాలున్నాయి.

# ఇందులో ఎలాంటి మార్పు లేదు.. ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ!



కేంద్ర ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలు పోస్టాఫీసు పథకాలు, కొన్ని పథకాలు వాణిజ్య బ్యాంకులలో కూడా అందుబాటులో ఉన్నాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్, పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ, కిసాన్ వికాస్ పత్ర మొదలైన పథకాలు జాబితాలో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం రాబోయే త్రైమాసికానికి వివిధ చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. 2025 ఏప్రిల్ నుండి జూన్ వరకు ఉన్న త్రైమాసికానికి పీపీఎఫ్, పోస్ట్ ఆఫీస్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ సహా వివిధ చిన్న పొదుపు పథకాలకు మునుపటి వడ్డీ రేటును కొనసాగించాలని నిర్ణయించింది. వరుసగా ఐదు త్రైమాసికాలుగా వడ్డీ రేటులో మార్పు జరగలేదు. ఏప్రిల్ 1, 2024 నుండి జూన్ 30, 2025 తో ముగిసే ఈ సంవత్సరం మొదటి త్రైమాసికానికి వివిధ చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు లేదు. 2024-25 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో ఉన్న రేట్లే కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలు పోస్టాఫీసు పథకాలు, కొన్ని పథకాలు వాణిజ్య బ్యాంకులలో కూడా అందుబాటులో ఉన్నాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్, పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ, కిసాన్ వికాస్ పత్ర మొదలైన పథకాలు జాబితాలో ఉన్నాయి. సుకన్య సమృద్ధి యోజన అత్యధిక వడ్డీ రేటును కలిగి ఉంది. వివిధ చిన్న పొదుపు పథకాల వివరాలు, వాటి తాజా వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి. పోస్టాఫీసులో తెరిచిన పొదుపు ఖాతాలో ఉన్న డబ్బుపై వచ్చే వడ్డీని సేవింగ్స్ డిపాజిట్ రేటు అంటారు. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ అనేది ఐదు సంవత్సరాలలో మెచ్యూరిటీ చెందే ఏకమొత్తం పెట్టుబడి పథకం. పెట్టుబడిదారులు కోరుకుంటే ఈ కాలాన్ని మూడు సంవత్సరాలు పొడిగించే అవకాశం ఉంది. కిసాన్ వికాస్ పత్ర కూడా ఏకమొత్తం పెట్టుబడి, 124 నెలల పరిపక్వత వ్యవధిని కలిగి ఉంటుంది. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకాలు దీర్ఘకాలిక పెట్టుబడిని ప్రోత్సహిస్తాయి. సంవత్సరానికి గరిష్టంగా లక్షన్నర రూపాయల వరకు పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఉంది. సుకన్య సమృద్ధి ఖాతాను ఆడపిల్ల పేరు మీద తెరవవచ్చు. అలాగే పీపీఎఫ్ ఖాతాను ఎవరైనా తెరవవచ్చు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com